
# ఎండపల్లిలోనే పి హెచ్‌సిని కొనసాగించాలి




2

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం | 07 జూన్, 2026 | పేజీలు :08

# అభివృద్ధి పథకాలు ప్రజలకు సమర్థవంతంగా అందేలా కృషి

## జగిత్యాల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్

## జగిత్యాల డిఎస్‌పి పురుషోత్తం రెడ్డి

**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :**ప్రజాపాలన – ప్రగతిపాలన కార్యక్రమంలో భాగంగా జగిత్యాల రూరల్ మండలం పొలాస గ్రామంలో శనివారం నిర్వహించిన గ్రామ సభ సమావేశంలో జగిత్యాల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్,జగిత్యాల డిఎస్పీ పురుషోత్తం రెడ్డి పాల్గొన్నారు. ప్రజల సమస్యలు, అభివృద్ధి అవసరాలు, సంక్షేమ పథకాల అమలుపై ప్రజల నుంచి అభిప్రాయాలు, సూచనలు స్వీకరించారు.సమావేశంలో జగిత్యాల డిఎస్పీ పురుషోత్తం రెడ్డి, జగిత్యాల రూరల్ ఎంపిడివో రమాదేవి,తహసీల్దార్ హకీమ్,సర్పంచ్ శంకర్ తో కలిసి పాల్గొన్న అదనపు కలెక్టర్ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు సమర్థవంతంగా అందేలా అధికారులు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్ సూచించారు. అలాగే గ్రామ పరిధిలోని మౌలిక వసతులు, పారిశుధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాలు తదితర అంశాలపై ప్రజలతో చర్చించి, అందిన వినతులు, ఫిర్యాదులను సంబంధిత శాఖల ద్వారా త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ ఆదేశించారు. గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, ప్రజల భాగస్వామ్యంతో స్థానిక సమస్యలను గుర్తించి పరిష్కరించడం గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో ముందుకు సాగేందుకు గ్రామ సభల ముఖ్య




ఉద్దేశ్యమని జగిత్యాల డిఎస్పీ పురుషోత్తం రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల రూరల్ ఎంపిడివో రమాదేవి,తహసీల్దార్ హకీమ్ శంకర్,గ్రామ కార్యదర్శి,సంబంధిత అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు,గ్రామ పాల్గొన్నారు.

# శిథిలావస్థలో ఉన్న ఇండ్లను వెంటనే ఖాళీ చేయాలి

## మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్




**ప్రజాపక్షం/పెద్దపల్లి :** పెద్దపల్లి పట్టణ ప్రజలు శిధిలావస్థలో ఉన్న ఇండ్లను వెంటనే ఖాళీ చేయాలని మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ అన్నారు. శనివారం రోజున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' చివరి దశలో భాగంగా పెద్దపల్లి మున్సిపల్ కౌన్సిల్ ఆధ్వర్యంలో పట్టణంలోని పలు వార్డు సభ్యులతో వార్డు సభలను ముమ్మరంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వహించిన సభలలో అధికారులు పలు కీలక సూచనలు చేశారు.మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ మాట్లాడుతూ రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని,శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో నివసిస్తున్న ప్రజలు వెంటనే వాటిని ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని కమిషనర్ సూచించారు.పట్టణంలో ఎవరూ కూడా రోడ్లపైన, డ్రైనేజీలలో చెత్త వేయకూడదని,దీనివల్ల నీరు నిలిచిపోయి ఇళ్లలోకి చేరుతుందని పేర్కొన్నారు.మున్సిపల్ యాక్ట్ 2019 నిబంధనలను అతిక్రమిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు భారీ జరిమానాలు విధిస్తామని ఆయన హెచ్చరించారు.హెల్మెట్ తప్పనిసరి – టౌన్ సీఐ ప్రవీణ్ కుమార్,వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలను ఖచ్చితంగా పాటించి ప్రమాదాల నివారణకు కృషి చేయాలన్నారు.ద్విచక్ర వాహనదారులు ప్రయాణాల్లో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సీఐ స్పష్టం చేశారు.పంట మార్పిడి అవసరం – మండల అగ్రికల్చర్ ఆఫీసర్ నాగార్జున:రానున్న కాలంలో ఎల్నినో ప్రభావంతో అనావృష్టి (కరవు) పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున, రైతులు సాంప్రదాయ పంటలకు భిన్నంగా పంట మార్పిడి విధానాన్ని అవలంబించాలని సూచించారు.ముఖ్యంగా పామ్ ఆయిల్ పంటల సాగును

2

# యాప్‌తో రైతులకు యూరియా కష్టాలు

- అందకుండా చేసే యూరియా యాప్ విధానం రద్దు
- రైతాంగానికి 24 గంటల ఉచిత విద్యుత్ పునరుద్ధరించాలి
- కేసీఆర్ పదేళ్లలో తెచ్చిన అప్పు 4 లక్షల కోట్లు అయితే కాంగ్రెస్ 2.5 ఏళ్లలోనే 4 లక్షల కోట్లు తెచ్చారు.
- కెసిఆర్ హయాంలో ఆస్తుల సృష్టి
- రేవంత్ పాలనలో అంతా లూటి
- పెట్రోల్, డీజిల్, ఎరువులు, నిత్యావసర ధరలు పెంచి దేశం పేరుతో ప్రజాధనాన్ని లూటీ చేస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వం
- కేసీఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష బిఆర్ఎస్ సభ్యత్వాలను విజయవంతం చేయాలి




**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** యూరియా యాప్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ పునరుద్ధరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సభలోని ప్రతిఒక్కరితో చేతులెత్తించి ప్రశాంత్ రెడ్డి మద్దతు కూడగట్టారు. ఈ డిమాండ్ల సాధన కోసం కాంగ్రెస్ ప్రభుత్వంపై



ఒత్తిడి తెచ్చేలా మరింత బలంగా ముందుకు తీసుకెళుతామని మోర్తాడ్ లలిత గార్డెన్‌లో జరిగిన సభ్యత్వ నమోదు సర్ అవగాహన కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో వేముల ప్రశాంత్‌రెడ్డి స్పష్టం చేశారు. కేసీఆర్ పాలనలో రైతులు కేవలం ఒక ఫోన్ కాల్‌తో యూరియా వారి పొలంలోకి చేరేదని, నేడు కాంగ్రెస్ తెచ్చిన సరికొత్త యాప్ నిబంధనలు రైతుల పాలిట శాపంగా మారాయని ప్రశాంత్‌రెడ్డి దుయ్యబట్టారు. ఈ యాప్‌తో రైతులు మీసేవ కేంద్రాల చుట్టూ అధికారుల చుట్టూ వారాల తరబడి తిరగాల్సి వస్తోందన్నారు. ఒక రైతు 20 సంచుల ధాన్యం మ్మాలనుకుంటే ఒకేసారి కాకుండా దఫదఫాలుగా నాలుగేసి సంచుల చొప్పున యాప్‌లో అనుమతినిస్తున్నారని, దీంతో రైతు ఐదుసార్లు కొనుగోలు కేంద్రాల చుట్టూ తిరగాల్సి వస్తోందని ఎద్దేవా చేశారు. సిఎం రేవంత్‌రెడ్డి రుణమాఫీ విషయంలో దేవుళ్లపై ఓట్లు వేసి మాట తప్పినందుకు ఇప్పుడు అదే దేవుళ్ల దగ్గరికి వెళ్లి ఆయా గుడులకు నిధులు ఇస్తూ ప్రాయాచిత్తం చేసుకోవడానికి నిధులు ఇస్తున్నారని వేముల ఎద్దేవా చేశారు. ప్రస్తుతం జరుగుతున్న పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ప్రతి కార్యకర్త బాధ్యతగా తీసుకుని గ్రామాలు, వార్డులు, బస్తీల స్థాయిలో విస్తృతంగా సభ్యత్వాలు నమోదు చేయించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సభ్యత్వ నమోదు జిల్లా ఇన్‌చార్జి వీజీగౌడ్, మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, జీవన్‌రెడ్డి, హన్మంత్ షిండే, జాజాల సురేందర్, నియోజకవర్గ సభ్యత్వ నమోదు ఇన్‌చార్జి వసంత, రాజారాం యాదవ్, నాయకులు , గ్రామాల అధ్యక్షులు, ఏజెంట్లు, నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ ఏఈ ని నియమించాలి

ప్రజాపక్షం/సారంగాపూర్: జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలంలో ఇంచార్జీ ఏఈ ఉండటం వల్ల, రెగ్యులర్ ఏఈ లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు నెలకొన్నాయి. గత 6 నెల లుగా ఏఈ పదవి ఖాళీగా ఉండడంతో విద్యుత్ సమస్యలు పెరిగిపోయాయి. దీని వల్ల రైతులు, విద్యుత్ వినియోగదారులు తీవ్రంగా నష్ట పోతున్నారు. విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు స్పందించి ఏఈని నియమించాలని ప్రజలు కోరుతున్నారు.

## బదిలీపై వెళ్తున్న బ్యాంక్ అధికారి కి సన్మానం

ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రం లోని సహకారసంఘం బ్యాంకు లో ఫీల్డ్ ఆఫీసర్ గా పనిచేస్తున్న మారుతి ఇటీవల బదిలీ కాగ శనివారం అయనను యామపూర్ సహకార సంఘం చైర్మన్ అంకతి రాజన్న శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.మారుతి బ్యాంకు పరిధిలో వినియోగదారులకు అందించిన సేవలను గుర్తు చేశారు.ఈకార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ రామకృష్ణ, సిబ్బంది సాయి ఖాతాదారులు బుర్రి లక్ష్మి నారయణ,గుడ రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ క్రీడా పాఠశాలకు విద్యార్థి ఎంపిక



ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం తిమ్మాపూర్ తండాకు చెందిన మెగావత్ స్టీవ్ ఆదిత్య నాయక్ తెలంగాణ క్రీడ పాఠశాలలో నాలుగో తరగతి ప్రవేశానికి ఎంపికైనట్లు మండల విద్యాధికారి బండారి మధు శని వారం తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ క్రీడ పాఠశాలకు ఎంపిక కావడంలో శిక్షణను అందించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మాధరాజు ను ఎంఈఓ బండారి మధు,కాంప్లెక్స్ హెచ్ఎం రాజన్న అభినందించారు.అనంతరం ఎంఈఓ మాట్లా డుతూ క్రీడలు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ,ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. క్రీడల్లోనూ రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎం ఈ ఓ బండారి మధు ఆకాంక్షించారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాపక్షం/మల్లాపూర్ : మండలంలోని ఓ బులాపూర్ గ్రామంలో ఆదివారం మైత్రి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు గ్రామ , సమీప గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ తోట రాజారెడ్డి అన్నారు. మెట్పల్లి మైత్రి హాస్పిటల్ వైద్యులచే శిబిరాన్ని ప్రారంభించి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందిస్తారని ఇట్టి అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# ప్రజల కోసం నిర్వహించే కార్యక్రమాలు కమ్యూనిస్టులు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### జనగాం మాజీ ఎమ్మెల్యే, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సీ హెచ్ రాజారెడ్డి




ప్రజా పక్షం/ వేములవాడ టౌన్: నిరంతరం ప్రజా సమస్యలపై నిర్వహించే పోరాటాలను ప్రజల వద్దకు తీసుక వెళ్లాల్సిన బాధ్యత ప్రతి కమ్యూనిస్టు కార్యకర్తలపై ఉందని, దోపిడీ ఉన్నంతకాలం కమ్యూనిస్టులు పోరాటాలు నిర్వహిస్తూనే ఉంటారని జనగాం మాజీ ఎమ్మెల్యే,సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సీ.హెచ్ రాజారెడ్డి అన్నారు. వేములవాడలోని మహనందీశ్వర బంకెట్ హాలులో సిపిఐ రాజకీయ శిక్షణా శిబిరం రెండవ రోజు కూడా జరిగింది. ఈ శిబిరాలకు ప్రిన్సిపల్స్ గా సిపిఐ జగిత్యాల కార్యదర్శి చెన్న విశ్వనాథం,పెద్దపల్లి జిల్లా సహాయ కార్యదర్శి గోషిక మోహన్ వ్యవహరించారు. రెండవ రోజు రాజకీయ శిక్షణా శిబిరంలో పార్టీ కార్యక్రమం అనే అంశంపై మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ సీ.హెచ్ రాజా రెడ్డి, కులం,వర్గం,వర్గ పోరాటాలు – సామాజిక న్యాయం అనే అంశంపై యూసఫ్ ,భారత స్వాతంత్ర్యోద్యమం – సిపిఐ పాత్ర అనే అంశంపై జమ్మల జితేందర్ రెడ్డి, మతం,మతోన్మాదం – లౌకికవాదం – కేంద్రంలో అమలవుతున్న హిందూత్వ ఎజెండా అనే అంశంపై ఉమా మహేష్ క్లాస్ లు బోధించారు. ఈ సందర్భంగా రాజా రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎన్ డి ఏ కూటమిలో కొనసాగుతున్న బిజెపి ప్రభుత్వం రోజురోజుకు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని, అమెరికా ఇరాన్ దేశాలు ఇరాక్ పై బాంబుల దాడులు నిర్వహిస్తున్న ప్పటికీ భారతదేశంలో గ్యాస్ పెట్రోల్ డీజిల్ కు ఎలాంటి కొరత ఏర్పడిందని బిజెపి నేతలు ప్రగల్భాలు పలికారని,ఐదు రాష్ట్రాల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రజల దృష్టిని మరల్చారని, ఎన్నికలు ముగియగానే దేశ ప్రజలపై పెను భారం మోపి విధంగా గ్యాస్, పెట్రోలు, డీజిల్ ధరలు విపరీతంగా పెంచిందని,ఇటీవల కాలంలో పెట్రోల్ డీజిల్ ధరలు మూడు సార్లు పెంచి సామాన్యులపై భారం వేసిందని అన్నారు. దేశంలో పెట్టుబడిదారుల ఆగడాలు రోజుకు పెరిగిపోతున్నాయని, కార్మికులు శ్రమ దోపిడీకి గురవుతున్నారని, ప్రభుత్వ రంగ సంస్థలు నిర్వీర్యం అవుతున్నాయని, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో పాలకులు విఫలం చెందుతున్నారని, ప్రజల సంక్షేమాన్ని గాలికి వదిలేసి పరిపాలన కొనసాగిస్తున్నారని, పాలకుల విధానాలపై, ప్రజల సమస్యల పరిష్కారం కోసమై కమ్యూనిస్టులు నిరంతరం ఉద్యమాలు నిర్వహించాలని, అనునిత్యం సైతాంతిక రాజకీయ అవగాహన చేసుకుని సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పోరాటాలకు సిద్ధం కావడానికి రాజకీయ శిక్షణ తరగతులు ఉపయోగపడతాయని రాజారెడ్డి పేర్కొన్నారు. సిపిఐ కరీంనగర్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల జిల్లాల కార్యదర్శులు పంజాల శ్రీనివాస్, తాండ్ర సదానందం, మంద సుదర్శన్, చెన్న విశ్వనాథం, వేములవాడ నియోజకవర్గ కన్వీనర్ కడారి రాములు తో పాటు ఆయా జిల్లాల కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ జిల్లా క్యాబినెట్‌లో మేకల మారుతి యాదవ్‌కు చోటు

ప్రజాపక్షం/రామగిరి : కల్వచర్ల గ్రామానికి చెందిన లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ అధ్యక్షులు లయన్ మేకల మారుతి యాదవ్ పదవి కాలం జూన్ 30న ముగుస్తుంది. అయితే వీరి నాయకత్వంలో క్లబ్ చేస్తున్న సేవలను గుర్తించి లయన్స్ క్లబ్ జిల్లా క్యాబినెట్‌లో స్థానం దక్కడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మేకల మారుతి యాదవ్ మాట్లాడుతూ జిల్లా క్యాబినెట్‌లో నాకు అవకాశం రావడం వ్యక్తిగత గుర్తింపు మాత్రమే కాదు,లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ సభ్యులందరి సేవా తపనకు, సమిష్టి కృషికి లభించిన గౌరవంగా భావిస్తున్నాను.సమాజ సేవే లక్ష్యంగా మరింత అంకితభావంతో పనిచేస్తున్నామని తెలిపారు.లయన్స్ క్లబ్ 320G జిల్లా (ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలు) పరిధిలోని 94 లయన్స్ క్లబ్‌లకు 202627 సంవత్సరానికి జిల్లా గవర్నర్‌గా లయన్ మోర బద్రేశం, మొదటి ఉప గవర్నర్‌గా లయన్ గుటుక చంద్రప్రకాశ్, రెండవ ఉప గవర్నర్‌గా లయన్ ఉదరి చంద్రమోహన్ ఎన్నికయ్యారు. వీరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా క్యాబినెట్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ చేపడుతున్న సేవా కార్యక్రమాలను గుర్తించి, క్లబ్ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్‌ను జిల్లా క్యాబినెట్ కి ఎంపిక చేశారు.జిల్లా క్యాబినెట్ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఈ నెల 7వ తేదీన కరీంనగర్‌లోని పద్మశాలి ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా తనను జిల్లా క్యాబినెట్‌కు ఎంపిక చేసిన జిల్లా గవర్నర్ మోర బద్రేశం, ఉప గవర్నర్లు గుటుక చంద్రప్రకాశ్, ఉదరి చంద్రమోహన్‌లకు, అలాగే సహకరించిన రీజినల్ చైర్మన్ శశాంక్, జోనల్ చైర్మన్ వెంకటేశ్వర్లు లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ సభ్యులందరికీ మేకల మారుతి యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు.జిల్లా క్యాబినెట్‌లో స్థానం దక్కిన మేకల మారుతి యాదవ్‌కు క్లబ్ సభ్యులు,లయన్స్ నాయకులు శ్రేయోభిలాషులు అభినందనలు తెలిపారు.



# నేత్రదానంతో ఇద్దరికి కంటి చూపు



ప్రజాపక్షం/రామగిరి : రామగిరి మండలం చందనాపూర్ గ్రామానికి చెందిన పొన్నం సారయ్య గౌడ్ (55) మృతి చెందగా, ఆయన కుటుంబ సభ్యులు తమ దుఃఖాన్ని పక్కనబెట్టి నేత్రదానానికి అంగీకరించారు.వారి ఈ గొప్ప నిర్ణయంతో సేకరించిన రెండు కార్నియాల ద్వారా ఇద్దరు దృష్టి లోపం ఉన్న వ్యక్తులకు చూపు ప్రసాదించే అవకాశం లభించింది.ఈ విషయం తెలుసుకున్న లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ డైరెక్టర్,మాజీ జెడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి వెంటనే స్పందించి, సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, ప్రచార కార్యదర్శి కేవీస్ వాసు, అలాగే ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్‌లను సంప్రదించి నేత్రాల సేకరణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ, నేత్రదానానికి అంగీకరించిన సారయ్య గౌడ్ భార్య శ్రీమతి సరోజన,కుమారులు అభిషేక్, కిషోర్, రాకేష్ కుటుంబ సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. వారి నిర్ణయం మరెందరికో స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు.జల్లారం గ్రామ సర్పంచ్ మంజుల శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ సాగర్ రావు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొని కుటుంబ సభ్యులను అభినందించారు.నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు, కార్యక్రమాన్ని సమన్వయం చేసిన సదాశయ ఫౌండేషన్ సభ్యులకు మరియు సహకరించిన ప్రతి ఒక్కరికీ లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ అధ్యక్షులు లయన్ మేకల మారుతి యాదవ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## 6వ వార్డు సమస్యలు పరిష్కరించాలని చైర్మన్‌కు వినతి

ప్రజాపక్షం / జమ్మికుంట : మున్సిపల్ పరిధిలోని 6వ వార్డులో నెలకొని ఉన్న సమస్యలు తక్షణమే పరిష్కరించాలని కోరుతూ ఏఐఎఫ్‌బి యూత్ కన్వీనర్ గూడెపు వంశీకృష్ణ మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. శనివారం నిర్వహించిన పట్టణ ప్రగతి ప్రజా పాలన కార్యక్రమంలో ఈ వినతిపత్రాన్ని అందజేశారు. వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని హౌసింగ్ బోర్డులోని వరద కాలువ ప్రధాన కూడల్ల వద్ద జాలి గ్రిల్స్‌ను ఏర్పాటు చేసినట్లయితే ప్లాస్టిక్ ఇతర వ్యర్థాలు వరద వృద్ధిని ఆపకుండా నిలిచిపోతాయని తగు చర్యలు తీసుకోవాలని విన్నవించారు. నూతనంగా కాలనీలో నిర్మించిన యోగా పార్క్‌ను వెంటనే ప్రారంభించి ప్రజలకు అందుబాటులో ఉంచాలని దానిని ఆనుకొని ఉన్న చేతిపంపును పునరుద్ధరించాలని, ఓపెన్ జిమ్, చెత్తతో నిండిన ఖాళీ స్థలంతోపాటు కాలనీలో ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా ఏర్పాటు చేసిన స్పీడ్ బ్రేకర్లు తదితర సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీపతి స్వర్ణలత నరేశ్, ఏఐఎఫ్‌బి సోషల్ మీడియా కన్వీనర్ జీయా ఉల్ అలీ, మున్సిపల్ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ టీచర్, బిజెపి మైనార్టీ మోర్చా అధ్యక్షులు నసీరుద్దీన్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియకు పట్టణ ప్రజలు సహకరించాలి

ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ : కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న సర్ ఓటర్ ప్రక్రియను పెద్దపల్లి పట్టణ ప్రజలు వినియోగించుకోవాలని పెద్దపల్లి ఆర్డీవో బి గంగయ్య అన్నారు.పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో శనివారం రోజు ఏర్పాటు చేసిన ప్రజా పాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆర్డీవో గంగయ్య మాట్లాడుతూ పట్టణంలో ప్రస్తుతం కొనసాగుతున్న ఎస్ ఐ ఆర్ (SIR) ప్రక్రియకు పట్టణ ప్రజలందరూ పూర్తిగా సహకరించి, విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పన్ ఆకుల వెంకటేష్,పలువురు కౌన్సిలర్లు,పట్టణ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## బ్రాంజ్ మెడల్ సాధించిన మహిళా కానిస్టేబుల్ శ్రీలతకు పోలీస్ కమిషనర్ ఘన సత్కారం



ప్రజాపక్షం/పెద్దపల్లి : 3వ ఆలిండియా పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో యోగా విభాగంలో బ్రాంజ్ మెడల్ సాధించి రామగుండం పోలీస్ కమిషనరేట్‌కు గౌరవం తీసుకువచ్చిన పెద్దపల్లి జోన్‌కు చెందిన మహిళా కానిస్టేబుల్ శ్రీలతను శనివారం రోజున రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ఘనంగా సత్కరించారు.ఇటీవల హర్యానా రాష్ట్రంలోని కర్నాల్‌లో మే 23, 2026న నిర్వహించిన 3వ ఆలిండియా పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో 35 నుంచి 45 సంవత్సరాల వయో విభాగంలో జరిగిన యోగా పోటీల్లో శ్రీలత ప్రతిభ కనబర్చి బ్రాంజ్ మెడల్ కైవసం చేసుకున్నారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ఆమెకు అభినందనలు తెలియజేసి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి శాఖకు మరింత పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్,కమాన్‌పూర్ ఎస్ఐ ప్రసాద్, పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు

ప్రజాపక్షం/పెద్దపల్లి : మద్యం తాగి ఆ మత్తులో వాహనాన్ని రోడ్డుపై అతివేగంగా అజాగ్రత్తగా నడుపుకుంటూ పోయే మందు బాబులు ట్రాఫిక్ పోలీసులకు చిక్కితే జైలుకెళ్లడం ఖాయమే ,మద్యం మత్తులో వాహనాలను నడుపుతూ రోడ్డుపై తిరిగి ప్రమాదాలకు కారకులు కావొద్దనే ఆలోచనతో చట్టపరంగా కఠినశిక్షలను విధిస్తున్నారు. పెద్దపల్లి పట్టణంలో ట్రాఫిక్ పోలీసులు ఇటీవల నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన 19 మందిని శనివారం స్థానిక కోర్టులో హాజరుపర్చగా విచారణ జరిపిన జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎన్. మంజుల బుద్దుల మధుకర్ కు 04 రోజులు జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు.

## భూక్య జాన్సన్ నాయక్ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/జన్నారం :** జన్నారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్య జాన్సన్ నాయక్ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై జాన్సన్ నాయక్ పట్ల తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా జాన్సన్ నాయక్‌కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ప్రజాసేవలో మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాజారాం రెడ్డి, సల్వా జనార్ధన్, ఫజల్, భారత్, మున్వర్, శ్రీనివాస్ గౌడ్, గంగాధర్, పురుషోత్తం, లక్ష్మీ నారాయణ, పేరం శ్రీనివాస్, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## 60 రకాల పక్షి జాతుల గుర్తింపు

### అటవీశాఖ డివిజనల్ అధికారి రామ్మోహన్

**ప్రజాపక్షం/జన్నారం:** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం జన్నారం అటవీశాఖ డివిజనల్ అధికారి రామ్మోహన్ మార్గదర్శకత్వంలో నిర్వహించిన బర్డ్ వాక్ కార్యక్రమం విజయవంతమైంది. కావల్ టైగర్ రిజర్వ్ పరిధిలోని గేట్ నెం.1 నుంచి బైసన్ కుంట వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. బర్డ్ వాక్ సందర్భంగా సుమారు 60 రకాల పక్షి జాతులను గుర్తించి పరిశీలించినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న వారికి పక్షుల వైవిధ్యం, వాటి ఆహారపు అలవాట్లు, నివాస ప్రాంతాలు, జీవన విధానం, వన్యప్రాణుల సంరక్షణ ప్రాముఖ్యతపై అటవీ అధికారులు అవగాహన కల్పించారు. ప్రజాపాలన కార్యక్రమం ద్వారా జీవవైవిధ్య పరిరక్షణ, ప్రకృతి సంరక్షణపై ప్రజల్లో చైతన్యం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని అటవీశాఖ డివిజనల్ అధికారి రామ్మోహన్ తెలిపారు. భూమి కోసం – జీవవైవిధ్య సంరక్షణ కోసం అనే సందేశంతో ప్రతి ఒక్కరూ ప్రకృతి పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. బర్డ్ వాక్‌లో పాల్గొనడం ద్వారా ఎన్నో రకాల పక్షులను ప్రత్యక్షంగా చూసే అవకాశం లభించిందని, అటవీ అధికారుల వివరణలతో పక్షుల జీవన విధానం, పర్యావరణ పరిరక్షణపై మంచి అవగాహన కలిగిందని పాల్గొన్న వారు తెలిపారు. అటవీశాఖ సిబ్బంది అంకితభావంతో ప్రకృతి పరిరక్షణ కోసం పనిచేస్తున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జన్నారం అటవీ రేంజ్ అధికారి బాబా ఖాదర్ వలీ, ఇందనపల్లి అటవీ రేంజ్ అధికారి లక్ష్మీ నారాయణ, శేషారం, అనిత, శ్రీకాంత్, అటవీ సెక్షన్ అధికారులు, అటవీ బీట్ అధికారులు, బేస్ క్యాంప్ సిబ్బంది, జన్నారం మండల ప్రజాప్రతినిధులు, స్థానిక యువత, తాళ్లపేట అటవీ రేంజ్ అధికారులు, డివిజన్ సిబ్బంది, హైదరాబాద్ నుంచి వచ్చిన ప్రకృతి ప్రేమికులు పాల్గొన్నారు.

## చందనగిరి శ్రీనివాస్‌కు టిపిసిసి ఎస్‌సి విభాగం రాష్ట్ర కార్యదర్శి పదవి



**ప్రజాపక్షం/చెన్నూరు :** చెన్నూరు నియోజకవర్గంలోని క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు చందనగిరి శ్రీనివాస్‌ను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్‌సి విభాగం రాష్ట్ర కార్యదర్శిగా నియమించారు. ఈ మేరకు టిపిసిసి ఎస్‌సి సెల్ చైర్మన్, మానకొండూరు ఎంఎల్ఎ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. చెన్నూరు ఎంఎల్ఎ, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా చందనగిరి శ్రీనివాస్ నియామక పత్రాన్ని అందుకున్నారు. రాష్ట్ర స్థాయిలో కీలక బాధ్యతలు దక్కడం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, ఎస్‌సి వర్గాల అభ్యున్నతి కోసం, పార్టీ బలోపేతం కోసం అంకితభావంతో పనిచేస్తానని చందనగిరి శ్రీనివాస్ తెలిపారు. తన నియామకానికి సహకరించిన పార్టీ అధిష్ఠానం, రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి, టిపిసిసి ఎస్‌సి సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. చెన్నూరు నియోజకవర్గంలో పార్టీ విస్తరణతో పాటు సామాజిక న్యాయం సాధనకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

## ప్లాస్టిక్ ప్రత్యామ్నాయాలే పర్యావరణ రక్షణకు ఆయుధాలు

### సింగరేణి శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్



**ప్రజాపక్షం/శ్రీరాంపూర్:** సమాజంలో రోజురోజుకీ విస్తరిస్తున్న ప్లాస్టిక్ నివారణకు మనం తీసుకునే ప్రత్యామ్నాయాలే పర్యావరణ రక్షణకు ఆయుధాలని శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ అన్నారు. శనివారం ప్రకృతి మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నస్పూర్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన పర్యావరణ పరిరక్షణ అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రెస్ క్లబ్ ప్రాంగణంలో మొక్కను నాటిన అనంతరం ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయంగా ఏర్పాటు చేసిన మట్టి, వెదురు పాత్రలు, వస్తువులు, పేపర్, జూట్ బ్యాగుల స్టాల్‌ను పరిశీలించి జూట్ బ్యాగులు, బట్టసంచులు ఆవిష్కరించి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ దేశ అవసరాల కోసం మైనింగ్ నిర్వహిస్తున్నప్పటికీ, అంతకు రెట్టింపు స్థాయిలో పర్యావరణ పరిరక్షణకు పాటుపడుతోందని తెలిపారు. సింగరేణి వ్యాప్తంగా 15 వేల హెక్టార్లలో ఐదున్నర కోట్లకు పైగా మొక్కలు, శ్రీరాంపూర్ ఏరియాలో 1500 హెక్టార్లలో 22 లక్షలకు పైగా మొక్కలు నాటినట్లు వివరించారు. ప్లాస్టిక్ ప్లేట్లు, గ్లాసుల వినియోగం తగ్గించి స్టీల్ పాత్రలు వాడేలా అందరూ ఆలోచన చేయాలని పిలుపునిచ్చారు. ప్రకృతి మిత్ర సంస్థ వ్యవస్థాపకులు గుండేటి యోగేశ్వర్ రావు మాట్లాడుతూ ప్లాస్టిక్ పర్యావరణానికి ఎంతటి ప్రమాదకరంగా మారిందో వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జీఎం ఎన్ సత్యనారాయణ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ వీరేశం, విశ్రాంత అటవీ అధికారి మల్లయ్య, అటవీ అధికారి సురేష్, నస్పూర్ ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు భాస్కర్ల రాజేశం, శ్రీరాంపూర్ ఏరియా ఎన్విరాన్మెంటల్ ఆఫీసర్ హనుమాన్ గౌడ్, పర్యావరణ ప్రేమికులు, ప్రెస్ క్లబ్ సభ్యులు, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

**ప్రజాపక్షం/కాసిపేట:** కాసిపేట మండలం మల్కెపల్లిలో అనుమానాస్పద స్థితిలో ఓ మహిళ మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మందమర్రి బూరుదగూడెంకు చెందిన దుర్గం లక్ష్మి (40) అనే మహిళ భర్తను వదిలేసి, ఐదుగురు పిల్లలతో మంచిర్యాల కొత్త రాజీవ్ నగర్ లో ఉండేది. ఆరు నెలల క్రితం పిల్లలను వదిలేసి మల్కెపల్లికి చెందిన పడిగల సంతోష్ అనే వ్యక్తితో కలిసి అక్కడే సహజీవనం చేస్తోంది. కాగా శనివారం ఉదయం ప్రమాదంలో తన భార్య మృతి చెందినట్లుగా సంతోష్ ఆమె మృతదేహాన్ని కాసిపేట ఆసుపత్రికి తీసుకువచ్చాడు. మృతదేహం ఒంటిపై గాయాలు ఉండడంతో అనుమానం వచ్చిన వైద్యులు పోలీసులకు సమాచారం అందించారు. దేవాపూర్ ఎస్ఐ గంగారాం ఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టగా, ఆమెను హత్య చేసినట్లుగా గుర్తించి వెంటనే కేసును ఛేదించారు. మల్కెపల్లికి చెందిన సంతోష్ కు ఇదివరకు ఇద్దరు భార్యలు ఉండగా, వారిలో ఒకరు చనిపోగా మరొకరు విడిచి వెళ్ళిపోయారు. ప్రస్తుతం దుర్గం లక్ష్మి తో సహజీవనం చేస్తున్న క్రమంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ దర్యాప్తులో దేవాపూర్ ఎస్ఐ గంగారాం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు ఉచిత నైపుణ్య శిక్షణ



**ప్రజాపక్షం / జైనూర్ :** నిరుద్యోగ యువతకు జిఎంఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కల్పించే ఉచిత ఉపాధి నైపుణ్య శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని జైనూర్ తాహసిల్దార్ ఆడబిర్షవ్, ఎంపిడిఒ సుధాకర్ రెడ్డి కోరారు. ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కె. హరిత చొరవతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. పదో తరగతి, ఇంటర్, డిగ్రీ చదివి మధ్యలో ఆపేసిన నిరుద్యోగుల కోసం ఈ నెల 9న మంగళవారం ఉదయం 10 గంటలకు జైనూర్ సిర్పూర్ రోడ్డులోని కేఆర్కే ఫంక్షన్ హాల్ లో అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ సదస్సులో ఎంపికైన అభ్యర్థులకు ఉచిత శిక్షణతో పాటు వసతి సదుపాయం కల్పిస్తారని, శిక్షణ అనంతరం ఉద్యోగ అవకాశాలు ఉంటాయని ఎంపీడీవో తెలిపారు. అర్హులైన యువతీ యువకులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు.

## 10న కలెక్టరేట్ ముందర మహాధర్నా




**ప్రజాపక్షం/ ఆదిలాబాద్ రూరల్:** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పెంచుతున్న ధరలపై ఈ నెల 10న ఉదయం 10 గంటలకు ఆదిలాబాద్ జిల్లాకలెక్టరేట్ ముందర మహాధర్నా చేపట్టనున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. శనివారం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సీపీఐ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, కమర్షియల్ గ్యాస్ ధరలను విపరీతంగా పెంచడం వల్ల సామాన్య ప్రజలు, కార్మికులు హోటళ్లలో భోజనం చేయడానికి కూడా ఇబ్బంది పడుతున్నారన్నారు. మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను కట్టబెడుతోందని విమర్శించారు. ఈ ధర్నాలో ప్రజలంతా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సీపీఐ రాష్ట్ర సమితి సభ్యురాలు ముడుపు నళిని రెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోడీకీ కుటుంబ వ్యవస్థపై అవగాహన లేకపోవడం వల్లే సమాన్యుల ఇబ్బందులు పట్టడం లేదని విమర్శించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కుంటాల రాములు, అర్ధాంగి రమేష్, తాబ్రష్ ఖాన్, కడప పాల్గొన్నారు.

## పశువులకు నివారణ టీకాలు వేయించాలి

**ప్రజాపక్షం/ తలమడుగు:** వానాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని పశువులకు గొంతువాపు, జబ్బవాపు నివారణ టీకాలు వేయించాలనీ జిల్లా పశువైద్యాధికారి రామారావు పేర్కొన్నారు. శనివారం తలమడుగు మండలం దేవాపూర్ శివార్లలో గల రాధే రాధే గోశాలలో పశువులకు టీకాలు వేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో పశువులు వ్యాధుల బారిన పడకుండా ముందస్తుగా టీకాలు వేయించాలని, ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తలమడుగు మండల వశువైద్యాధికారిణి డాక్టర్ లావణ్య, పశువైద్య సిబ్బంది అరుణ్, విజయ్, గోపాల మిత్ర జంగు తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల - హైదరాబాద్ జాతీయ రహదారి నిర్మించండి

### కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి రఘునాథ్ వినతి

**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** మంచిర్యాల హైదరాబాద్ మధ్య ప్రస్తుతం ఉన్న రాజీవ్‌రహదారి వల్ల ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించడానికి మంచిర్యాల హైదరాబాద్ మధ్య కొత్త జాతీయ రహదారిని నిర్మించాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డిని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి కోరారు. శనివారం హైదరాబాద్‌లో కేంద్ర మంత్రిని ఆయన కలిసి జాతీయ రహదారి నిర్మాణం విషయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రతిపాదిత నాగ్‌పూర్ హైదరాబాద్ గ్రీన్‌ఫీల్డ్ హైవేను చంద్రపూర్, ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, సిద్దిపేట మీదుగా హైదరాబాద్ వరకు నిర్మించే విధంగా ఉన్న అవకాశాలను పరిశీలించే విధంగా కేంద్రమంత్రిని కోరినట్లు తెలిపారు. మంచిర్యాల హైదరాబాద్ మధ్య జాతీయ రహదారి నిర్మిస్తే ప్రస్తుతం రాజీవ్‌రహదారి వల్ల వాహనదారుల ఇబ్బందులు తొలుగుతాయని తెలిపారు.

## ఇన్స్ట్రక్టర్, ఆయా పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాపక్షం/జైనూర్:** జైనూర్ మండలంలోని వివిధ ప్రీప్రైమరీ కేంద్రాల్లో ఇన్స్ట్రక్టర్లు, ఆయా పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి జాదవ్ మధుకర్ తెలిపారు. శనివారం తన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని గోండుగూడ గౌరీ, జంగంవాడి గూడ, బూసిమెట్ట, రామ్ నాయక్ తండా ప్రాథమిక పాఠశాలల పరిధిలోని కేంద్రాల్లో ఈ నియామకాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఇన్స్ట్రక్టర్ పోస్టులకు ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన అభ్యర్థులు, ఆయా పోస్టులకు ఏడో తరగతి ఉత్తీర్ణులైన మహిళలు అర్హులని వెల్లడించారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈ నెల 9వ తేదీలోపు సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు తమ దరఖాస్తులను సమర్పించాలని సూచించారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ

ప్రజాపక్షం/భీమ్‌గల్: మండల కేంద్రంలో లింబాద్రి గుట్ట వద్ద బ్రాహ్మణ కుంటలో పడి ముగ్గురు పిల్లలు మృతి చెందిన ఒడ్డెర కాలనీకి సంబంధించిన పిల్లలు అరవింద్, వర్షిని, హరీష్‌లు ఆడుకుంటూ పక్కనే ఉన్న కుంటలో ప్రమాదవశాత్తు పడి మునిగి చనిపోయారు. కాగా శనివారం బాల్కొం డ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌కుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపాన్ని తెలిపారు. వారి కుటుంబాలను ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా ఆర్భాటం, "సమరశీల" కార్యకర్తల కన్నీరు !

ప్రజాపక్షం / నిర్మల్ : నిర్మల్ నియోజకవర్గ భారతీయ జనతాపార్టీలో అంతర్గత అసంతృప్తి జ్వాలలు బహిరంగంగానే వెల్లువలా ఎగిసి పడుతున్నాయి. దశాబ్దాలుగా పార్టీ సిద్ధాంతాన్ని నమ్ముకుని, జెండా మోసిన పాతకాపులు, సీనియర్ నాయకులు ప్రస్తుత నియోజకవర్గ నాయకత్వ వైఖరిపై సోషల్ మీడియా వేదికగా తిరుగుబాటు బావుటా ఎగురవేయడం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఏకపక్ష పోకడలు, కార్పోరేట్ తహా రాజకీయాలతో క్షేత్రస్థాయి కార్యకర్తలను విస్మరిస్తున్నారంటూ శ్రేణులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీని బలమైన ప్రత్యామ్నాయ శక్తిగా నిలబెట్టేందుకు పాత తరం నాయకులు, ద్వితీయ శ్రేణి కేడర్ తమ సర్వస్వాన్ని పణంగా పెట్టి పనిచేశారు. అయితే, ప్రస్తుతం నియోజకవర్గంలో కేవలం పేపర్ ప్రకటనలు, సోషల్ మీడియా పబ్లిసిటీ స్టంట్లు, ఫోటోల హడావుడి తప్ప క్షేత్రస్థాయిలో కార్యకర్తను ఆదరించే నాథుడే కరువయ్యాడని సీనియర్లు వాపోతున్నారు. వేదికలపై నాయకులు మెరుస్తున్నా, గెలుపు కోసం స్వేదం చిందించిన సైనికులు మాత్రం అనాథలుగా మిగిలిపోయారనే భావన వ్యక్తమవుతోంది. ఇతర పార్టీల నుండి వచ్చిన వారికి ఇస్తున్న ప్రాధాన్యత దశాబ్దాలుగా నమ్ముకున్న పాత కాపులను పరాయికరణకు గురి చేస్తోందని, కీలక నిర్ణయాల్లో తమను తొక్కేస్తున్నారని వారు మండిపడుతున్నారు. ముఖ్యంగా పార్టీ కోసం సర్వస్వం త్యాగం చేసిన పాత తరం నేతలను, క్రియాశీలక కార్యకర్తలను సంప్రదించకుండానే నియోజకవర్గంలో ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని, దీనివల్ల క్షేత్రస్థాయిలో ద్వితీయ శ్రేణి నాయకత్వం తీవ్ర నైరాశ్యంతో మునిగిపోయిందని సీనియర్లు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. కష్టకాలంలో పార్టీ జెండాను భుజాన ఎత్తుకొని, పోలీసు లాఠీ దెబ్బలకు ఎదురొడ్డి నిలిచిన అసలైన కార్యకర్తల కన్నీళ్ళకు, అవమానాలకు కాలమే సమాధానం చెబుతుందంటూ వారు సామాజిక మాధ్యమాల్లో పెడుతున్న పోస్టులు ఇప్పుడు స్థానిక శ్రేణులను తీవ్రంగా ఆలోచింపజేస్తున్నాయి. సోషల్ మీడియా లో వచ్చే లైకులు, కామెంట్లు అసలైన ఓట్లుగా మారవనే నిజాన్ని నాయకత్వం గ్రహించాలని సీనియర్ నేతలు హెచ్చరిస్తున్నారు. పోలింగ్ బూత్ స్థాయిలో నిలబడే కార్యకర్తను నిర్లక్ష్యం చేస్తే ఎంతటి రాజకీయాధిపత్యమైనా కుప్పకూలక తప్పదని, కార్యకర్త కన్నెర్ర చేస్తే ఎలా ఉంటుందో చూపిద్దాం అంటూ సాక్షాత్తు సీనియర్లే పోస్టులు పెట్టడం పార్టీలోని తీవ్రతకు అద్దం పడుతోంది. ఇప్పటికైనా రాష్ట్ర అధిష్ఠానం జోక్యం చేసుకొని పేపర్ ప్రకటనల సమిష్టి నాయకత్వాన్ని నెలకొల్పకపోతే నిర్మల్ కోటలో బీజేపీ పునాదులు కదలడం ఖాయమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి

### రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు



ప్రజాపక్షం / భైంసా : మరో రెండు రోజుల్లో రుతుపవనాలు తెలంగాణ రాష్ట్రాన్ని తాకనున్న నేపథ్యంలో జిల్లాల్లో మిగిలి ఉన్న వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే.రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన హైదరాబాద్ నుండి వరి కొనుగోలు ప్రక్రియ, ఈ నెల 9న నిర్వహించనున్న మండల మహిళా సమాఖ్య సభ్యులకు ఆర్టీసీ బస్సుల పంపిణీ కార్యక్రమం, అలాగే నీట్ పరీక్ష నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. భైంసా సబ్ కలెక్టర్ కార్యాలయం నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతోందని తెలిపారు. తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే లారీల ద్వారా మిల్లులు, గోదాములకు తరలిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే పలు గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ఖాళీ అయ్యాయని, మిగిలిన ధాన్యం, కొనుగోలు ప్రక్రియను కూడా త్వరితగతిన పూర్తి చేస్తామని పేర్కొన్నారు. జూన్ 9న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న మండల మహిళా సమాఖ్యాలకు ఆర్టీసీ బస్సుల పంపిణీ కార్యక్రమానికి జిల్లా నుంచి లబ్ధిదారులను తరలించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.వెంకటేశ్వర్లు భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఉపాధి శిక్షణ సంస్థ ఏర్పాటుకు చర్యలు వేగవంతం చేయాలి

### కలెక్టర్ భవేశ్ మిశ్రా



ప్రజాపక్షం / నిర్మల్ టౌన్: జిల్లాలో గ్రామీణ ప్రాంతాల నిరుద్యోగ యువతీ, యువకులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించి స్వయం ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఏర్పాటుకు సంబంధించి శని వారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీ క్ష సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత యువతకు మా ర్కెట్ అవసరాలకు అనుగుణంగా వివిధ రంగాల్లో నైపుణ్య శిక్షణ అందించడం ద్వారా ఉపాధి అవకాశాలు పెంపొందించవచ్చని తెలిపారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లీడ్ బ్యాంక్ సహకారంతో జిల్లాలో ఆధునిక సదు పాయాలతో కూడిన ఆర్‌సెటి కేంద్రాన్ని ఏర్పాటు చేయడా నికి చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ శిక్షణ సంస్థ ద్వారా సంప్రదాయ కోర్సులతో పాటు తేనెటీగల పెంప కం, పుట్టగొడుగుల సాగు, మత్స్య సంపద అభివృద్ధి, పాడి పరిశ్రమ, కంప్యూటర్, ఇతర సాంకేతిక ఆధారిత కోర్సులు చిన్న వ్యాపారాల నిర్వహణ, సేవారంగానికి సంబంధించిన నైపుణ్య శిక్షణలను అందించే అవకాశాలను పరిశీలించాలని అధికారులకు సూచించారు. ఈ శిక్షణలు యువతకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించడమే కాకుండా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడ ంలో దోహదపడుతాయని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉట్నూర్, నిజామాబాద్ జిల్లాలోని ఆర్‌సెటి శిక్షణ సంస్థద్వారా నిర్వహిస్తున్న కోర్సులు, శిక్షణా విధానాలు, లబ్ధిదారుల ఎంపిక, ఉపాధి కల్పన అవకాశాలు తదితర అంశాలపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయా కేంద్రాల విధానాలను అధ్యయనం చేసి నిర్మల్ జిల్లాలో కూడా సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. జిల్లాలో ప్రతిపాదిత శిక్షణ కోసం అవసరమైన స్థలం, మౌలిక సదుపాయాలు, శిక్షణా కార్యక్రమాల రూపక ల్పన, నిర్వహణ విధానాలపై సంబంధిత శాఖల అధికా రులు పనిచేసి త్వరితగతిన ప్రతిపాదనలు సిద్ధం చేయా లని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రాంగోపాల్, కార్మిక శాఖాధికారి రాజలింగు, ఉపాధి కల్పన అధికారి విజయలక్ష్మీ, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ రహిత కళాశాల, ప్రపంచ పర్యావరణ దినోత్సవం



ప్రజాపక్షం /భైంసా: పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ రహిత కళాశాల ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నేడు పర్యా వరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా రాబోయే కాలంలో కాలుష్య నివారణలో ముందుంటూ పర్యావరణ సమతూల్యతను కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందని అలాగే ఈ రోజు జీవ పరిణామానికి అవసరమైన ఆక్సీజన్ ఎంతో ప్రాముఖ్యత ప్రముఖ పాత్ర వహిస్తోందని దాని యొక్క కొరత ఏర్పడి విష వాయువులు పెరిగిపోయి ఓజోన్ పొర తొలగిపోవడం అనేది మనం ఎదుర్కొంటున్న తీరు ఉష్ణోగ్రత పెరగడం వాటిని చూస్తూనే ఉన్నామని కా వున వీటన్నిటి యొక్క ప్రభావం రాబోయే తరాలపైన పడ కుండా ఉండాలి అంటే పర్యావరణ సమతుల్యత నేతలో పర్యావరణ పరిరక్షణలో ప్లాస్టిక్ నివారణలో ప్రతి ఒక్కరు విధిగా తమ బాధ్యతను పాటిస్తూ మరియు ప్లాస్టిక్ నివా రణ, చెట్లు నాటడం ఎంత వృక్ష సంపదను మనం పెంచు కుంటే అంత మానవ మనుగడ అభివృద్ధి చెందుతుందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల వృక్షశాస్త్ర అధ్యాపకులు జి.కిషన్ మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత నివారణలో ఎటువంటి చర్యలు తీసుకోవాలో వారు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.రఘునాథ్ కళాశాల కో ఆర్డినేటర్ డా.రవికుమార్ సీనియర్ అధ్యాపకులు డా. భీంరావు, డా.పవన్‌కుమార్, డా.శంకర్, డా.గుంత సుధా కర్, ఎస్.ఎస్.ఎస్. సమన్వయకర్తలు ఆరే రాజు, డా.ఓం ప్రకాష్, డా. సంతోష్ కుమార్, డా.కల్పన, మజార్, అబ్దు ల్లా, దివ్య, సురేందర్, శ్రావణ్య, ఆర్షియా, ఇర్ఫాన్, ఉజ్మా, సమరీన్, ముత్యం, వహీద్ తదితర అధ్యాపకులు కారా ్యలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

ప్రజాపక్షం / లోకేశ్వరం : లోకేశ్వరం మండలంలోని ధర్మోర మరియు పంచగుడి గ్రామాలలో, ఇటీవలే అనారోగ్యంతో స్వర్గస్తులైన మంగలి రాందాస్ ఆత్మశాంతి చేకూరాలని, బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియపరుస్తూ మనోధైర్యాన్ని వ్యక్తం చేశారు. కష్టకాలంలో తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపి అధ్యక్షుడు సాయన్న, సర్పంచ్‌లు మమత, భాస్కర్‌రెడ్డి, సంజీవరెడ్డి సాయేందర్, బీజేపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాపక్షం / తానూర్ : నాయి బ్రాహ్మణుల సమస్యలు పరిష్కరించాలని నాయి బ్రాహ్మణ సంఘం తానూర్ మండల అధ్యక్షుడు సాయినాథ్ అన్నారు. మండలంలోని బాలాజీ గుట్ట ఆలయ ప్రాంగణంలో శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నాయి బ్రాహ్మణులకు ఇప్పటి వరకు ఏలాంటి సహాయం అందించలేదని అన్నారు. ప్రభుత్వం నాయి బ్రాహ్మణులకు రుణాలు అందించి ఆదుకోవాలని కోరారు. అనంతరం నూతనంగా ఎన్నికైన నాయి బ్రాహ్మణుల వార్డు సభ్యులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, సాయినాథ్, కైలాస్, మాధవరావు, దత్తు, అవధూత్, అర్జున్, గంగాధర్, సాయన్న, ఆయా నాయి బ్రాహ్మణుల నాయకులు పాల్గొన్నారు.

## అడవులను సంరక్షించడం మన అందరి బాధ్యత

### ఫారెస్ట్ రేంజ్ అధికారి రాథోడ్ రమేష్

ప్రజాపక్షం / నర్సాపూర్ (జి) : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో 99 రోజుల కార్యాచరణలో భాగంగా క్షేత్రస్థాయిలో అటవీ శాఖ అధికారులు పచ్చదనాన్ని పెంపొందించడం, పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పిస్తూ సమర్థవంతంగాసేవలను అందిస్తున్నారు. శనివారం రోజు బూర్గుపల్లి జి గ్రామంలో ఫారెస్ట్ రేంజ్ అధికారి రాథోడ్ రమేష్ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి గ్రామస్తులందరూ అడవుల పరిరక్షణకు అందరూ కృషి చేయాలని కోరారు. వన్య ప్రాణులను వేటాడొద్దని, అటవీ ప్రాంత సరిహద్దుల్లో ఉన్న చేన్లలో విద్యుత్ తీగలను అమర్చకూడదని, వాటితో వన్య ప్రాణులకు ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అరుణ్‌లాల్ నాయక్, అటవీ శాఖ అధికారులు, అటవీశాఖ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## కిశోర బాలికలకు అవగాహన సదస్సు.... బ్లడ్ టెస్టులు

ప్రజాపక్షం / దిలావర్‌పూర్ : ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులలో భాగంగా నిర్మల్ జిల్లాలోని దిలావర్‌పూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్నేహ సంఘాల కిశోర బాలికలకు రక్తహీనతకు సంబంధించిన బ్లడ్ టెస్టులు చేయడం జరిగింది. అవగాహన సదస్సు నిర్వహిస్తూ ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి విజయలక్ష్మీ మాట్లాడుతూ, కిశోర బాలికలకు స్నేహ సంఘాల యొక్క ప్రాముఖ్యతను మరియు ఎడ్యుకేషన్ ఏ విధంగా చేయాలి, ఏలాంటి న్యూట్రిషన్ ఫుడ్ తీసుకోవాలి, ఆకుకూరల వల్ల ఏ విధంగా రక్తం పొందాలి, పెద్దలపట్ల వినయంగా ఎలా ఉండాలి, మనల్ని మనం ఎలా రక్షించుకోవాలి. పిల్లలు ఏలాంటి భయాలకు లోను కాకుండా ధైర్యంగా ముందుకెళ్తూ ఆత్మ విశ్వాసం పెంపొందించుకోవాలి, మీ యొక్క ఆశయం సాధించుకోవాలి, తల్లి దండ్రులకు మంచి పేరు తేవాలని బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలని ప్రభుత్వ పథకాలు ఏ విధంగా అందిపుచ్చుకోవాలి, మహనీయుల చరిత్రలను చదవాలని మనం కూడా చరిత్ర నిర్మించాలని పేర్కొనడం జరిగింది. అదేవిధంగా మెడికల్ ఆఫీసర్, ప్రియాంక మాట్లాడుతూ హెల్త్ కు సంబంధించిన ఆరోగ్య చిట్కాలు పాటించాలని యోగా చేయాలని మెడికల్ టెస్టులు చేయించుకోవాలని బయటి ఆహారం తినకూడదని వచ్చే వర్షాకాలంలో దోమలు, ఈగలు రాకుండా చూసుకోవాలని మంచి ఆహారం తినాలని బ్లడ్ శాతం మంచిగా పెంచుకోవాలని జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి డాక్టర్ కొత్తపల్లి విజయలక్ష్మీ ,సిహెచ్ఓ రాజేశ్వర్ , శార, శ్రీనివాస్ అసిస్టెంట్ మేనేజర్ సురేష్, అకౌంటెంట్ మహేష్ వివిఏలు గంగామణి కళావతి మీనా కిషోర బాలికలు పాల్గొన్నారు.

# ప్రజలలో అవగాహన పెంపొందించేందుకే గ్రామ, వార్డు సభలు

### తాగునీటి అవసరాల కోసం త్వరలో నిజాంసాగర్ ద్వారా నీటి విడుదల

### కలెక్టర్ ఇలా త్రిపాఠి




**ప్రజాపక్షం/నిజామాబాద్ :** సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలతో పాటు వివిధ అంశాలపై ప్రజలలో అవగాహన పెంపొందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్రజాపాలనప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గ్రామపంచాయతీలో గ్రామ సభలను, మున్సిపల్ పట్టణాలలో వార్డు సభలను నిర్వహిస్తోందని కలెక్టర్ ఇలా త్రిపాఠి వెల్లడించారు. వర్ని మండలం హుమ్నాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో శనివారం సర్పంచ్ అప్పిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభకు కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై జయజయహే తెలంగాణ గీతాలాపనతో సభకు శ్రీకారం చుట్టి సిఎం రేవంత్‌రెడ్డి సందేశాన్ని వినిపించారు. పంటల మార్పిడి, సరైన మోతాదులో ఎరువులు వినియోగం, రక్షిత మంచినీటి సరఫరా, వర్షపు నీటిని ఒడిసిపట్టడం, భూగర్భజలాల సంరక్షణ, విరివిగా మొక్కల పెంపకం, పర్యావరణ సమతుల్యాన్ని కాపాడటం, ప్రత్యేక ఓటరు జాబితా సవరణ, వానకాలంలో సీజనల్ వ్యాధులు సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై సంబంధిత అధికారులు ప్రజలకు అవగాహన కల్పించి మాట్లాడారు. వ్యవసాయ రంగంలో జిల్లా అరుదైన ఘనతను కలిగి ఉందని గుర్తు చేశారు. పరిస్థితులకనుగుణంగా పంటల మార్పిడి విధానాన్ని అవలంభిస్తూ సాగు రంగంలో ప్రత్యేకతను చాటాలని రైతులకు సూచించారు. ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమంపై ప్రజలకు సులభంగా అర్థమయ్యే రీతిలో కలెక్టర్ బోర్డుపై ముఖ్యమైన తేదీలు ఇతర వివరాలు రాస్తూ అవగాహన కల్పించారు. జూన్ 25 నుండి బిఎల్‌ఓలు ఇంటింటికి తిరుగుతై ఎస్‌ఐఆర్ ప్రక్రియ నిర్వహిస్తారని, వారికి సహకరించాలని కోరారు. ప్రతిఒక్కరూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావలని మహిళలు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకుంటూ ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యతనివ్వాలన్నారు. గ్రామసభలో ఆర్డీఓ విజయలక్ష్మి, మధుసూదన్, శ్రీనివాస్, ప్రశాంత్, అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

**ఎరువులు కొనే విషయంలో రైతులను ఒత్తిడికి గురి చేయొద్దు**

ఎరువులు కొనే విషయంలో రైతులను ఎలాంటి ఒత్తిడికి గురిచేయరాదని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలోని ఎరువులు, దుకాణాలు, వివిధ సంస్థల ద్వారా యూరియా, ఇతర ఎరువులు కొనే రైతులకు వారి అంగీకారం లేకుండా వేరే ఏ రకమైన ఇతర ఉత్పత్తులను కొనుగోలు చేయాలని ఒత్తిడి చేయకూడదని సూచించారు. యూరియా ఎరువులు కొనుగోలు చేసేందుకు వచ్చే పలువురు రైతులకు నానో యూరియా కొనుగోలు చేయాలని కొంతమంది ఎరువుల దుకాణాదారులు వివిధ సంస్థల వారు ఒత్తిడి చేస్తున్నట్లు జిల్లా యంత్రాంగం దృష్టికి వచ్చిందన్నారు. ఇలా యూరియా ఎరువులతో ముడిపెడుతూ ఇతర ఉత్పత్తులను కొనుగోలు చేయాలని రైతులను బలవంతం చేయటం ఎంతమాత్రం సమంజసం కాదన్నారు. రైతులు కోరిన ఎరువులను మాత్రమే వారికి అందించాలని సూచించారు. ఈ నిబంధనలు అతిక్రమిస్తూ రైతులను ఎవరైనా ఒత్తిడి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## వేధింపులు భరించలేక ఒకరు ఆత్మహత్య

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** గ్రామస్తుల వేధింపులు భరించలేక ఒకరు ఆత్మహత్య చేసుకున్న ఘటన ధర్పల్లి మండలంలో శనివారం చోటు చేసుకుంది. ఎస్ఐ సందీప్ తెలిపిన మేరకు వివరాలిలా ఉన్నాయి. మండలంలోని గోవింద్‌పల్లి గ్రామానికి చెందిన కుంట వసంత ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆమె భర్త కుంట గంగాధర్ (43) వ్యవసాయం, ఎలక్ట్రీషియన్ పని చేసుకుంటూ జీవనం సాగించేవాడని, గత మే లో గ్రామానికి చెందిన ఒక వ్యక్తికి విద్యుత్ పనులు చేస్తున్న సమయంలో అతనికి కరెంట్ షాక్ తగిలి గాయాలయ్యాయని ఈ సంఘటనకు గంగాధర్‌ను బాధ్యునిగా చేస్తూ గాయపడిన వ్యక్తికి పరిహారం చెల్లించాలని కొంతమంది గ్రామస్తులు పలుమార్లు ఒత్తిడి తెచ్చి వేధించారని జూన్ 5 న రాత్రి మరుసటి రోజు ఈ విషయంపై మాట్లాడేందుకు రావాలని, ఎలాగైనా పరిహారమివ్వాలని మళ్లీ ఒత్తిడి చేయటంతో కొంతమంది గ్రామస్తుల వేధింపులు భరించలేక గంగాధర్ శనివారం పొలం వద్దకు వెళుతానని చెప్పి వెళ్లి పొలం పక్కన ఉన్న చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురికి తరలించినట్లు తెలిపారు.

## 8న కలెక్టరేట్ ముందు ధర్నా



**ప్రజాపక్షం/ఎడపల్లి:** గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జూన్ 8న చేపట్టబోయే చలో కలెక్టర్ కార్యాలయం ధర్నాను జయప్రదం చేయాలని సిఐటియు ఎడపల్లి నాయకురాలు జె.పద్మ పిలుపునిచ్చారు. శనివారం నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలో రాబోయే ధర్నా కార్యక్రమానికి సంబంధించిన ముందస్తు సమాచార పత్రాన్ని పంచాయతీ కార్యదర్శికి అందచేశారు. ఈ సందర్భంగా నాయకురాలు జె.పద్మ మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ కార్మికులకు ప్రభుత్వమే నేరుగా గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలన్నారు. ప్రతి నెల 1వ తేదినే కార్మికుల జీతాలను వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని, గత రెండు, మూడు నెలలుగా నిలిచిపోయిన వేతనాలను ఎటువంటి ఆలస్యం లేకుండా వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జూన్ 8న కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ధర్నాలో కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎడపల్లి గ్రామ పంచాయతీ సిబ్బంది కె.లక్ష్మి, కె.మల్లమ్మ, రంజిత్, పెద్ద గంగారాం, ఎ.నాగరాజు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి అందుబాటులో: ఎస్ఐ

**ప్రజాపక్షం/నిజామాబాద్ రూరల్ :** ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని ఎస్ఐ సందీప్ అన్నారు. నూతన ఎస్‌హెచ్ఓగా సందీప్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల జరిగిన పోలీసుశాఖ బదిలీలలో భాగంగా ఇందల్వాయి పిఎస్‌లో ఎస్‌హెచ్ఓగా విధులు నిర్వహించిన ఎస్సై సందీప్ ధర్పల్లి పిఎస్‌కు బదిలీ అయ్యారు. సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండల ప్రజలు శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని కోరారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, చట్ట విరుద్ధ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీస్‌స్టేషన్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందన్నారు.

# నీట్ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి




**ప్రజాపక్షం/నిజామాబాద్ :** ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నీట్ పరీక్షకు పకడ్బంధీగా ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. నీట్ (యుజీ) 2026 పునఃపరీక్ష నిర్వహణకు సంబంధించి ఢిల్లీ నుంచి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ తెలంగాణ ఇన్‌చార్జి అభిషేక్‌సింగ్, హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించి మాట్లాడారు. నీట్ పరీక్ష దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న అత్యంత కీలకమైన పరీక్ష అన్నారు. గతంలో చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో ఈసారి నీట్ పరీక్ష నిర్వహణలో గోప్యత, భద్రత, పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యతనివ్వాలని సూచించారు. ప్రశ్నపత్రాల రవాణా, భద్రపర్చే ప్రక్రియ, పరీక్షా కేంద్రాల నిర్వహణ తదితర అంశాల్లో అన్ని శాఖల సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ ధృవీకరణ పరికరాలు, విద్యుత్ తాగునీరు, వైద్య సదుపాయాలు తదితర ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ భుజంగరావు, డీఆర్‌డీఓ సాయన్న, డీఎఓ వీరస్వామి, శ్రీకాంత్ రెడ్డి, ప్రవీన్, శ్రీనివాస్, నిర్వాహకులు పాల్గొన్నారు.

## రైతు వ్యతిరేక విధానాలపై తహసీల్దార్‌కు వినతిపత్రం




**ప్రజాపక్షం/ఎడపల్లి:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న వ్యవసాయ, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ శనివారం నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలో ఎఐయుకెఎస్ నాయకులు తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎఐయుకెఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు గుమ్ముల గంగాధర్ మాట్లాడుతూ.. రోజు రోజుకూ వ్యవసాయ పెట్టుబడి ఉత్పత్తుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా డీఏపీ, కాంప్లెక్స్ ఎరువుల ధరలను విపరీతంగా పెంచడమే కాకుండా మార్కెట్‌లో రైతులకు యూరియా అందుబాటులో లేకుండా కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని మండిపడ్డారు. పెరుగుతున్న పెట్టుబడులకు అనుగుణంగా ప్రభుత్వం కనీస మద్దతు ధరలను నిర్ణయించడం లేదని విమర్శించారు. 2026 ఖరీఫ్ పంటలకు గానూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలు అత్యంత నామమాత్రంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. క్వింటాల్ వరికి కేవలం 72రూపాయాలు, మొక్కజొన్న కు 10రూపాయలు, పెసరుకు 12రూపాయాలు మాత్రమే పెంచడం రైతాంగాన్ని అవమానించడమేనన్నారు. ప్రస్తుత వ్యవసాయ రంగ సంక్షోభానికి కేంద్ర ప్రభుత్వమే ప్రత్యక్ష కారణమని, కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తూ రైతులకు అన్యాయం చేస్తుందని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు శ్రీపతి మల్లేష్, కాశ రవి, సుదర్శన్, హన్మండ్లు, ఎల్.గంగాధర్, వైద్యనాథ్, రెంజల్ గంగాధర్, నారాయణ, కొంద్ర లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## పంట మార్పిడితోనే అధిక లాభాలు

**ప్రజాపక్షం/ఎడపల్లి:** భూసార రక్షణ ఆశించిన దిగుబడుల సాధన కోసం రైతులు తప్పనిసరిగా పంట మార్పిడి విధానాన్ని అవలంభించాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు. నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని ధర్మారం, మంగళ్‌పహాడ్, జమ్లం, ఎడపల్లి గ్రామాల్లో శనివారం ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో సాంప్రదాయ పంటలకు భిన్నంగా ఆరుతడి పంటల వైపు మళ్లాలని అధికారులు కోరారు. ఒకే రకమైన పంటల వల్ల భూమిలో పోషకాలు లోపించి దిగుబడులు తగ్గుతాయని వివరించారు. వ్యవసాయ సమస్యల పరిష్కారాలు, కొత్త యూరియా యాప్ పనితీరుపై రైతులకు అవగాహన కల్పించారు. గ్రామాల్లో విద్యుత్‌లో వోల్టేజ్ ఇబ్బందులు, తాగునీటి ఎద్దడి నివారణ చర్యలపై చర్చించారు.ఈ కార్యక్రమాల్లో తహసీల్దార్ దత్తాత్రి, ఎంపీడీవో శంకర్, ఎవో సిద్దిరామేశ్వర్, పోలీస్ శాఖ సిబ్బంది, ఆయా గ్రామాల సర్పంచులు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పరిసరాల శుభ్రతే ప్రధానం

**ప్రజాపక్షం/భీమ్‌గల్ రూరల్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 9 రోజుల కార్యాచరణలో భాగంగా పలు గ్రామపంచాయతీల్లో ప్రత్యేక గ్రామసభలు నిర్వహించారు. శనివారం పురాణీపేట్ గ్రామంలో నిర్వహించిన గ్రామసభకు హాజరైన తహసీల్దార్ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో మురికి కాలువలను శుభ్రపర్చటం పిచ్చిమొక్కలను తొలగించడం, తాగునీటి వనరులు, వాటర్ ట్యాంకులను పరిశుభ్రంగా ఉంచటం, వీధి దీపాల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. పరిశుభ్రతను పాటించటంతో వ్యాధుల వ్యాప్తిని నివారించవచ్చని



చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ సుమ దేవేందర్ గౌడ్ అన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, నాయకులు మహిళలు పాల్గొన్నారు.

## హోటళ్లపై సివిల్ సప్లయ్ అధికారుల దాడి

### 15 డొమెస్టిక్ సిలిండర్లు సీజ్




**ప్రజాపక్షం/ఎడపల్లి:** నిజామాబాద్ ఎడపల్లి మండల కేంద్రంతో పాటు పరిసర ప్రాంతాల్లోని హోటళ్లపై శనివారం సివిల్ సప్లై అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా గృహ వినియోగ గ్యాస్ సిలెండర్లను వ్యాపార అవసరాలకు వాడుతున్నారనే నమ్మదగిన సమాచారంతో ఈ తనిఖీలు చేపట్టారు. మండల కేంద్రమైన ఎడపల్లితో పాటు జాన్కంపేట్, ఎమ్మెస్సీ ఫారం, సాటాపూర్ గేట్ ప్రాంతాల్లోని పలు హోటళ్లు, టిఫిన్ సెంటర్లలో అధికారులు ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో వాణిజ్య అవసరాల కోసం అక్రమంగా ఉపయోగిస్తున్న 15గృహ వినియోగ ఎల్పీజీ సిలిండర్లను అధికారులు గుర్తించి, స్వాధీనం చేసుకున్నారు. నిబంధనలు ఉల్లంఘించి గృహ వినియోగ సిలిండర్లను వాడుతున్న సంబంధిత హోటల్ యజమానులపై 6ఏసెక్షన్ కింద కేసులు నమోదు చేసినట్లు సివిల్ సప్లై అధికారి ఆకుల మహేష్ తెలిపారు. స్వాధీనం చేసుకున్న 15సిలిండర్లను తదుపరి చర్యల కోసం ఎడపల్లిలోని స్థానిక గ్యాస్ ఏజెన్సీకి అప్పగించామన్నారు. నిబంధనలు అతిక్రమించి కమర్షియల్ అవసరాలకు డొమెస్టిక్ సిలిండర్లు వాడితే చట్టపరమైన చర్యలు తప్పవని, నిబందనలు పాటించకుండా అక్రమంగా గ్యాస్ సిలిండర్లు వాడే వారిపై నిరంతరం నిఘా ఉంటుందని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ తనిఖీల్లో సివిల్ సప్లై సిబ్బంది, స్థానిక రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## బడిబాటతో ప్రభుత్వ పాఠశాలల్లో చేరికలకు అవగాహన

**ప్రజాపక్షం/నెక్కొండ:**బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నెక్కొండ మండల ఉపాధిహామీ పని కేంద్రంలో గ్రామస్తులతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వివరించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం నుండి ఎంపిపిఎస్ నెక్కొండలో పూర్వ ప్రాథమిక పాఠశాలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భారతి, బిక్షపతి, మాలతి, రాజేందర్,గ్రామస్తులు పాల్గొన్నారు.

## కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

**ప్రజాపక్షం/మంగపేట:** తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్ సూచనల మేరకు శనివారం మంగపేట మండలంలోని రాజుపేట గ్రామానికి చెందిన కానూరి వెంకన్న (టైలర్) ఇటీవల అనారోగ్యంతో భాధ పడుతూ గతకొద్ది రోజుల క్రితం స్వర్గస్థులు అవ్వగా శనివారం వారి నివాసం వద్దకు వెళ్లి అయన చిత్రపఠానికి పూలమాల వేసి అయన మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపి రేపటి రోజు జరగబోయే దశదిన కర్మలకుగాను రాజుపేట గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు చొరవతో సుమారుగా 13500 రూపాయలు అయన తల్లి దేవమ్మ కి ఆర్థిక సాయం అందించి అధైర్య పడకుండా ఉండాలి అండగా మేముంటాం అని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు, బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి తుమ్మూరి రాంరెడ్డి, మాజీ సర్పంచ్ చందర్లపాటి శ్రీనివాస్, గ్రామ కమిటీ అధ్యక్షులు పొట్రూ సమ్మయ్య, మండల ఎస్సి సెల్ అధ్యక్షులు పళ్ళికొండ యాదగిరి, బిసిసెల్ మండల ఉపాధ్యక్షులు వీర్ల జయకృష్ణ , విరారెడ్డి, చదలువాడ సత్యనారాయణ పాల్గొన్నారు.

## సిద్ధంశెట్టి లక్ష్మణరావుకు సన్మానం

**ప్రజాపక్షం/మంగపేట:**ములుగు జిల్లా మంగపేట మండలం కమలాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు సిద్ధంశెట్టి లక్ష్మణరావు కి తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ పొలిటికల్ విభాగం వైస్ చైర్మన్ అయినందుకు కమలాపురం బిఆర్ఎస్ పార్టీ నాయకులు లక్ష్మణరావు కి శుభాకాంక్షలు తెలియజేసి రాబోయే రోజుల్లో ఆర్యవైశ్య సంఘంలో మరిన్ని పదవులు అలంకరించి సంఘానికి సేవ చేయాలని కోరుకొని శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కమలాపురం బిఆర్ఎస్ పార్టీ నాయకులు తుక్కని శ్రీనివాస్, ఎండి కుర్బాన్ అలీ, పబ్బోజు సత్యనారాయణ చారి, నల్లూరి పద్మారావు, చికుర్తి సుధాకర్, యాదాండ్ల రాజయ్య, గుడిసేవ నాగేశ్వరరావు, డిజే రాజేష్, తాడేల ధర్మ గంగుల శ్రీనివాస్, జాంగిర్, డాక్టర్ బట్టు శ్రీను, బండారి లింగమూర్తి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అధికారం పోయిందనే అసూయతో బురదజల్లారు

### జువ్వాడి కృష్ణారావు



**ప్రజాపక్షం /మల్లాపూర్ :** గత పదేళ్ల బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో ఏనాడు కూడా వేసంగిలో మొక్కజొన్న కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యాన్ని కొనుగోలు చేయలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం రైతులను ఆదుకునేలా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తే అధికారం కోల్పోయి అసూయతో ప్రభుత్వం పై బిఆర్ఎస్ పార్టీ రోడ్డెక్కి ధర్నాలు చేసి బురదజల్లే ప్రయత్నం చేసిందని పీసీసీ నాయకుడు జువ్వాడి కృష్ణారావు అన్నారు.ఈ సందర్భంగా ఓబులాపూర్ పాత దామరాజు పల్లి మల్లాపూర్ గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను, అదేవిధంగా వ్యవసాయ మార్కెట్ యార్డులో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా మార్క్‌ఫెడ్ ద్వారా నియోజకవర్గ స్థాయిలో దాదాపు రెండు లక్షల క్వింటాళ్ల మొక్కజొన్న ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసి రైతుల పక్షాన నిలిచిందన్నారు.బిఆర్ఎస్ పార్టీ నాయకుల కల్లిబొల్లి మాటలతో రైతులను తప్పుదోవ పట్టించేలా వ్యవహరించారని కానీ రైతులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు చెప్పే మాటలు వినలేదన్నారు.మండలవ్యాప్తంగా లక్ష క్వింటాళ్ల వరి ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించిందని, మిల్లులకు తరలించిన వెంటనే రెండు మూడు రోజుల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసిందని కాంగ్రెస్ అంటేనే రైతు ప్రభుత్వమని నిరూపించింది అన్నారు. మొక్కజొన్న వరి ధాన్యం సేకరణలో ప్రభుత్వం విఫలం చెందిందంటూ బిఆర్ఎస్ పార్టీ రోడ్డెక్కి చేసిన ధర్నాలకు గ్రామాల్లో కొనుగోలు చేసిన ధాన్యం సేకరణ చెంపపెట్టు లాంటిదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ జిల్లా అధ్యక్షుడు జలపతి రెడ్డి, ఏఎంసి చైర్మన్ అంతడుపుల పుష్కలత నరసయ్య, వైస్ చైర్మన్ ఇట్టేడి నారాయణ రెడ్డి,సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు రోండ్ల రాజేశ్వరి రాజారెడ్డి,మాజీ ఎంపీపీ నల్ల రాజన్న, పార్టీ మండలాధ్యక్షుడు మాట్ల సోమయ్య,సర్పంచులు కనుమూల వెంకటేష్,ధరం సోత్ సురేందర్,పాతకాల మానస కిరణ్, మాజీ విఎస్ఎస్ చైర్మన్ సిరిపురం రవీందర్,ఏం సి డైరెక్టర్ నూతి పెల్లి రాజం, నాయకుడు , వరద సురేష్,రాజేందర్ రెడ్డి,శాఖ పురపూ కిరణ్,ఎడ్ల సురేష్,తదితరులున్నారు.

# మొదటిదశలోనే బ్రెయిన్ ట్యూమర్ గుర్తిస్తే వ్యాధి నియంత్రణ

### మెడికవర్ ఆసుపత్రి వైద్యులు న్యూరో సర్జన్ డా.రాజీవ్‌రెడ్డి, అనస్థీషియా నిపుణులు డా. వినయ్




**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** బ్రెయిన్ ట్యూమర్ అనేది వయస్సుతో సంబంధం లేకుండా ఎవరికైనా వచ్చే అవకాశం ఉన్న ఆనారోగ్య సమస్య అని న్యూరో సర్జన్ డాక్టర్ రాజీవ్‌రెడ్డి, అనెస్థీషియా నిపుణులు డాక్టర్ వినయ్ తెలిపారు. వరల్డ్ బ్రెయిన్ ట్యూమర్ డేను పురస్కరించుకొని శనివారం జగిత్యాల ప్రెస్‌క్లబ్‌లో కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ బ్రెయిన్ ట్యూమర్ అంటే వెంటనే క్యాన్సర్ అని భావించాల్సిన అవసరం లేదని, చాలా సందర్భాల్లో ఇది నాన్ – క్యాన్సరస్ ట్యూమర్లుగా కూడా ఉండొచ్చని వారు స్పష్టం చేశారు.ముఖ్యంగా మొదటిదశలో లక్షణాలు గుర్తించకుండా ఆలస్యంగా ఆసుపత్రికి రావడం వల్ల చికిత్స క్లిష్టమవుతుందని వారు చెప్పారు. ప్రారంభంలోనే గుర్తిస్తే వ్యాధి నియంత్రణ మెరుగ్గా ఉండే అవకాశం ఎక్కువగా ఉంటుందని డా. రాజీవ్‌రెడ్డి పేర్కొన్నారు. సాధారణంగా ఇవి చిన్న సమస్యలుగా అనిపించినా, స్కానింగ్ ద్వారా బ్రెయిన్ ట్యూమర్‌ను గుర్తించే అవకాశం ఉంటుందని తెలిపారు. అనుమానం వచ్చిన వెంటనే సిటీ లేదా ఎంఆర్ఐ స్కాన్ చేయించుకోవడం అత్యంత అవసరమని సూచించారు. బ్రెయిన్ ట్యూమర్ అనేక రకాలు ఉంటాయని వారు వివరించారు. కొన్ని సందర్భాల్లో శస్త్రచికిత్స చేసిన తర్వాత కూడా ట్యూమర్ మళ్లీ వచ్చే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. అందుకే రోగులు రెగ్యులర్ ఫాలోఅప్ తప్పనిసరిగా చేయించుకోవాలని డా. రాజీవ్‌రెడ్డి సూచించారు.మెదడు సంబంధిత వ్యాధులకు ఇప్పుడు జిల్లా స్థాయిలో కూడా ఆధునిక వైద్య సదుపాయాలు అందుబాటులోకి వచ్చాయని,ఆధునిక ఎండోస్కోపిక్ సర్జరీల ద్వారా ప్రస్తుతం మంచి ఫలితాలు సాధిస్తున్నామని, రోగులు త్వరగా కోలుకుంటున్నారని చెప్పారు. చిన్న లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదిస్తే ప్రాణాపాయం తగ్గించవచ్చని న్యూరో సర్జన్ డాక్టర్ రాజీవ్‌రెడ్డి వెల్లడించారు.ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సులో మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్, దాసరి చంద్రశేఖర్,సాయితేజ,తదితరులు పాల్గొన్నారు.

# కొత్త పెన్షన్ దరఖాస్తులపై సోషల్ మీడియాలో వైరల్

### ప్రభుత్వం నుండి అధికారికంగా ఎలాంటి ప్రకటన రాలేదు: ఎంపిడిఒ సురేష్

**ప్రజాపక్షం/ముత్తారం :** కొత్త పెన్షన్ల దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైందంటూ వాట్సాప్,ఇతర సోషల్ మీడియా గ్రూపుల్లో వార్తలు జోరుగా వైరల్ అవుతున్నాయి.దీంతో పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలవ్యాప్తంగా గత ఎన్నో ఏళ్లుగా పెన్షన్ కోసం కళ్లు కాయలు కాచేలా ఎదురుచూస్తున్న అర్హులైన లబ్ధిదారులు ఒక్కసారిగా అలర్ట్ అయ్యారు.ప్రభుత్వం నుంచి ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడక ముందే దరఖాస్తులకు కావాల్సిన పత్రాలను సిద్ధం చేసుకునే పనిలో పడ్డారు.సర్టిఫికెట్ల కోసం క్యూ కట్టిన జనంఇప్పటికే దరఖాస్తుదారులు తమకు పెన్షన్లు వస్తాయనే ఆశతో కులం, ఆదాయం,నివాస ధృవీకరణ పత్రాలతో పాటు బ్యాంక్ పాస్‌బుక్, ఆధార్ కార్డు,తెల్ల రేషన్ కార్డు తదితర కీలక పత్రాల జిరాక్స్ కాపీలను సిద్ధం చేసుకున్నారు.ఈ క్రమంలో పలువురు లబ్ధిదారులు ఒక అడుగు ముందుకు వేసి మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాలకు,గ్రామ పంచాయతీ ఆఫీసులకు పరుగులు తీస్తున్నారు.

**వద్దన్నా వినకుండా దరఖాస్తుల అందజేత :** ప్రభుత్వం నుంచి పెన్షన్ల దరఖాస్తు ప్రక్రియ అధికారికంగా ఇంకా మొదలుకాలేదని, ఇప్పుడు అప్లికేషన్లు తీసుకోవడం కుదరదని అధికారులు మొత్తుకుంటున్నా లబ్ధిదారులు వినడం లేదు.ఎక్కడ తమకు అవకాశం చేజారిపోతుందోననే భయంతో సిబ్బంది చేతుల్లో బలవంతంగా దరఖాస్తు పత్రాలను పెట్టి వెళ్తున్నారు. ప్రభుత్వం నుండి

**ఎలాంటి ప్రకటన రాలేదు: ఎంపిడిఒ**

ఇదే వార్త విషయంపై ముత్తారం ఎంపీడీవో సురేష్ ని ప్రజాపక్షం విలేకరి వివరణ కోరగా తమకు ప్రభుత్వ నుండి ఎలాంటి ప్రకటన రాలేదని ఎంపీడీవో సురేష్ తెలిపారు.

## ఉద్యోగులకు బదిలీలు సహజం

**ప్రజాపక్షం/ముత్తారం :**ప్రతి ఉద్యోగికి బదిలీలు సహజమని ఇరిగేషన్ డి ఈ రాజేంద్రనాథ్ అన్నారు.శనివారం పెద్దపల్లి జిల్లా ముత్తారం సబ్ డివిజన్ పరిధిలో విధులు ముగించుకుని బదిలీపై వెళ్తున్న ఇరిగేషన్ అసిస్టెంట్ ఇంజనీర్ సమీరోద్దీన్‌ను శనివారం కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఇరిగేషన్ డివిజనల్ ఇంజనీర్ రాజేంద్రనాథ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ వీడ్కోలు సమావేశంలో ఏఈ సమీరోద్దీన్ సేవలను కొనియాడారు. అనంతరం ఆయనను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డి ఈ రాజేంద్రనాథ్, ఏఈ లు నితీష్,ప్రసన్న,వర్క్ ఇన్స్పెక్టర్ రమేష్,మల్లేష్,జూనియర్ అసిస్టెంట్ మొగిలి,లాస్కర్స్ రామరాజ్,నర్సయ్య తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## వన్యప్రాణులు, పక్షుల సంరక్షణలో ప్రజల భాగస్వామ్యం కీలకం

### మంథని అటవీ రేంజ్ అధికారి ఎం. వినయ్ నాయక్

**ప్రజాపక్షం/ముత్తారం :** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యక్రమాల్లో భాగంగా వన్యప్రాణులు,పక్షుల సంరక్షణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని మంథని అటవీ రేంజ్ అధికారి ఎం. వినయ్ నాయక్ అన్నారు.శనివారం పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని పారుపల్లి గ్రామ పరిధిలో మైదంబండ బీట్, బేగంపేట సెక్షన్‌లో ఉన్న పారుపల్లి పెద్ద చెరువు వద్ద "బర్డ్ వాక్స్ అండ్ వైల్డ్ లైఫ్ అవేర్‌నెస్" కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,యువతకు అడవుల్లో నివసించే వివిధ రకాల పక్షులు, వన్యప్రాణులు,జీవవైవిధ్యం ప్రాధాన్యంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మంథని అటవీ రేంజ్ అధికారి ఎం. వినయ్ నాయక్ మాట్లాడుతూ, ప్రకృతి సమతుల్యతను కాపాడడంలో పక్షులు, వన్యప్రాణులు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. జీవ వైవిధ్య పరిరక్షణ ద్వారా భావి తరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించవచ్చని పేర్కొన్నారు.అడవులు, చెరువులు, సహజ వనరుల సంరక్షణలో ప్రజల భాగస్వామ్యం అవసరమన్నారు.కార్యక్రమంలో భాగంగా బర్డ్ వాచింగ్, ట్రెక్కింగ్, పర్యావరణ పరిరక్షణ, వన్యప్రాణుల సంరక్షణ అంశాలపై ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు.పారుపల్లి గ్రామ సర్పంచ్ చొప్పరి సంపత్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రకృతి సంపద పరిరక్షణకు ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ అధికారి జె.తిరుపతి,ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ ఎస్.కే.నహీదా పర్వీన్ (బేగంపేట),ఎస్.డి. రహమతుల్లా,ఎం. అమీరుద్దీన్,ఫారెస్ట్ బీట్ అధికారులు ఎస్. మేఘరాజ్,టి. రామ్‌సింగ్,ఎ.మాధురి,పి.రంజిత,బయాలజిస్ట్ చంద్రకాంత్,పారుపల్లి గ్రామ సర్పంచ్ చొప్పరి సంపత్,పోతారం, పారుపల్లి గ్రామాల ప్రజాప్రతినిధులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ టీచర్.. బతుకమ్మ సేవలు మరువలేనివి



**ప్రజాపక్షం/ముత్తారం :** అంగన్‌వాడీ టీచర్ గా 40 ఏళ్లుగా సేవలు అందించిన బతుకమ్మ సేవలు మరువలేనివి గ్రామ సర్పంచ్ బియ్యని శివకుమార్ అన్నారు.శనివారం ముత్తారం మండలంలోని మైదంబండ గ్రామంలో అంగన్వాడి టీచర్ గా బతుకమ్మ గత 40 సంవత్సరాలుగా సేవలందించి, ఎంతోమంది పిల్లల భవిష్యత్తుకు పునాది వేసిన పూజ్యులు బతుకమ్మ ఇటీవల పదవీ విరమణ పొందారు.ఈ సందర్భంగా ఆమె నిరంతర,నిస్వార్థ సేవలను కొనియాడుతూ గ్రామంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బియ్యని శివకుమార్ గారు గ్రామ పాలకవర్గ సభ్యులందరితో కలిసి బతుకమ్మని శాలువాతో ఘనంగా సత్కరించి,జ్ఞాపికలు అందజేశారు.వారి అమూల్యమైన సేవలకు గ్రామస్తుల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.నాలుగు దశాబ్దాల పాటు ఆమె చేసిన సేవలు మా గ్రామానికి ఎల్లప్పుడూ గర్వకారణమని సర్పంచ్ కొనియాడారు.ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గ సభ్యులు,అంగన్‌వాడీ సిబ్బందితో పాటు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## ఆరుతడి పంటల సాగు వైపు మొగ్గు

### ఎఇఒ శశిధర్

**ప్రజాపక్షం/ముత్తారం :** నేల ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ, వాతావరణ మార్పులకు అనుగుణంగా రైతులు తమ సాగు పద్ధతులను మార్చుకోవాలని ముత్తారం మండల వ్యవసాయ విస్తరణ అధికారి శశిధర్ సూచించారు.శనివారం మండలంలోని మైదం బండ గ్రామంలో ఖేతీ బచావో అభియాన్ కార్యక్రమంలో భాగంగా రైతులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈఓ శశిధర్ మాట్లాడుతూ పొలాల్లో రసాయన ఎరువులు, పురుగు మందులను విచ్చలవిడిగా వాడడం వల్ల భూమి నిస్సారంగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.రాబోయే వానాకాలంలో తుఫానుల వల్ల వచ్చే వాతావరణ మార్పులను తట్టుకునేందుకు వీలుగా రైతులు ఆరుతడి పంటల సాగు వైపు మొగ్గు చూపాలని కోరారు.అలాగే ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోని రైతులు ఎవరైనా ఉంటే, వెంటనే నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బియ్యని శివకుమార్,వ్యవసాయ అధికారులు,గ్రామ రైతులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ మృతిపై పోలీసుల సంతాపం..

**ప్రజాపక్షం/శివ్వంపేట :** మండల కేంద్రమైన శివ్వంపేట పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న మహిపాల్ మృతిపై స్థానిక పోలీసులు సంతాపం వ్యక్తం చేశారు. శుక్రవారం కానిస్టేబుల్ మహిపాల్ శివ్వంపేటలో తన విధులు ముగించుకొని స్వగ్రామమైన రామాయంపేట కోమటిపల్లికి బైక్‌పై వెళ్తుండగా రామాయంపేట శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మృతిచెందారు. విధి నిర్వహణలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారని, మహిపాల్ మృతి బాధకరం అని పోలీసులు సంతాపం తెలిపారు.

## మహిళను వేధిసున్న యువకుడిపై కేసు నమోదు

**ప్రజాపక్షం/శివ్వంపేట :** శివ్వంపేట మండలం అల్లీపూర్ గ్రామంలో ఓ మహిళను యువకుడు వేధించిన ఘటన వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన సాదు సురేష్ అదే గ్రామానికి చెందిన ఓ మహిళను గత మూడు నెలలుగా వేధిస్తున్నాడు. ఈ నెల 5న సాయంత్రం మహిళ బాత్రూంలో స్నానం చేస్తుండగా సాదు సురేష్ తన మొబైల్‌లో రికార్డింగ్ చేశాడని, ఈ విషయమై బాధిత మహిళ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ మధుకర్‌రెడ్డి తెలిపారు.

## సుతార్‌పల్లి, జాన్సీలింగాపూర్‌లో గ్రామసభలు



**ప్రజాపక్షం/రామాయంపేట:** మండల పరిదిలోని సుతార్‌పల్లి, జాన్సీలింగాపూర్ గ్రామాల్లో శనివారం గ్రామసభలు నిర్వహించారు. గ్రామసభల్లో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక నివేదికను సభలో చర్చించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. సుతార్‌పల్లిలో సర్పంచు మద్దూరి సునీల్, జాన్సీలింగాపూర్‌లో సర్పంచు మానేగల్ల రామకిష్టయ్య అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించారు. ఈకార్యక్రమాలకు తహాశీల్దార్ రజనికుమారి, ఎంపీవోలు హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల స్వచ్ఛతలో బాగంగా ఇళ్ల వద్దే తడి, పొడి చెత్తను వేరుచేసి పంచాయతి సిబ్బందికి అందించే ప్రక్రియపై అవగాహన కల్పించారు. రానున్న వర్షాకాలం దృష్యా సీజనల్ వ్యాదులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పారిశుద్య నిర్వహణపై ముఖ్యమైన సూచనలు చేశారు. ప్రభుత్వ సంక్షేమ పతకాల అమలు, స్థానిక సమస్యల పరిష్కారంపై సభలో చర్చించారు. గ్రామాల అభివృద్ధికి ప్రజలతో పాటు అధికారులు సహకరించాలని ఆయా గ్రామాల సర్పంచులు కోరారు.

# ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక గ్రామ సభ



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని లక్ష్మీ పూర్ గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా సర్పంచ్ కాసం రాజశేఖర్ అధ్యక్షతన శనివారం ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు .సభకు ప్రత్యేక అధికారిగా నియమితులైన మండల వ్యవసాయ అధికారి కరుణ మాట్లాడుతూ ఎలినివో ప్రభావం కారణంగా ఏడాది సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యె అవకాశం ఉందన్నారు.ఈ నేపథ్యంలో రైతులు నీటి వినియోగం తక్కువగా ఉండే ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు.యూరియా వినియోగాన్ని తగ్గించేందుకు నానో యూరియాను ఉపయోగించాలని కోరారు.సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ ప్రతి రైతు సహజ సాగు పద్ధతులను అవలంబించాలని సూచించారు.భూమి సారాన్ని పెంపొందించి పంట దిగుబడులు పెంచేందుకు వ్యవసాయ శాఖ ద్వారా జీలుగు విత్తనాలను సబ్సిడీపై అందిస్తున్నట్లు తెలిపారు.వ్యవసాయ శాఖ సూచించిన సన్న రకాలను మాత్రమే వినియోగించాలని కోరారు .రైతులు పంట అవశేషాలను తగలబెట్టకుండా భూమిలో కలియ దున్నాలని సూచించారు.భూమిలో కలియదున్నాలని సూచించారు .పంట అవశేషాలు నిర్వహణ ద్వారా భూమి సారం పెరగడంతోపాటు పర్యావరణ పరిరక్షణకు దోద పడుతుందని పేర్కొన్నారు.గ్రామంలో ఎవరైనా పంట అవశేషాలు కాల్చితే వారికి 5000 వరకు జరిమానా విధించబడును సూచించారు. అనంతరం మిషన్ భగీరథ గ్రిడ్ డి ఈ మాట్లాడుతూ శుభ్రమైన తాగునీటి సరఫరా ,క్లోరినేషన్ ,పైప్ లైన్ లీకేజీల నివారణ చర్యలపై ప్రజలకు సూచనలు చేశారు.వర్షాకాలంలో బ్లీచింగ్ పౌడర్ తో ట్యాంకులను వారానికి ఒకసారి శుభ్రంగా ఉంచాలని సూచించారు .విద్యుత్ సబ్ ఇంజనీర్ మాట్లాడుతూ ఇనుప స్టార్టర్ బాక్సులు ఉన్న కాడ వాటిని తొలగించి ప్లాస్టిక్ బాక్సులను ఉపయోగించాలని సూచించారు.సర్పంచ్ కాసం రాజశేఖర్ మాట్లాడుతూ ఘన పదార్థాల వ్యర్థాల నిర్వహణలో భాగంగా తడి చెత్త ,పొడి చెత్త ,సానిటరీ వ్యర్థాలు స్పెషల్ కేర్ వ్యర్థాలు అనే నాలుగు రకాల చెత్త డబ్బులను ప్రతి ఇంటిలో ఏర్పాటు చేసుకొని చెత్తను ఇంటి వద్దని వీరు చేసి వేరు చేసి గ్రామపంచాయతీ సిబ్బందికి అందించాలని సూచించారు .3 వేల మొక్కలను పెద్దగుట్టకు నాటుటకు సిద్ధంగా ఉన్నాయని అలాగే ప్రతి ఇంటికి 6 మొక్కలు అందించడం జరుగుతుందని తెలిపారు.ప్రజల భాగస్వామ్యంతో గ్రామాభివృద్ధి ప్రజల భాగస్వామ్యంతో గ్రామాభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడమే ఈ గ్రామసభ ప్రధాన ఉద్దేశం అని తెలిపారు .ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కరుణ,విద్యుత్ సబ్ ఇంజనీర్ రాజేందర్ ,మిషన్ భగీరథ అధికారులు ,సర్పంచ్ కాసం రాజశేఖర్,ఉప సర్పంచ్ సంగేమ్ రజిత తిరుపతి , వార్డు సభ్యులు,ఏఎన్ఎం చిలుకమ్మ అంగన్వాడి టీచర్లు ఆశా కార్యకర్తలు వివో ఏలు గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ప్రతిభ ఉపకార వేతనాలకు విద్యార్థుల ఎంపిక



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులను ఉన్నత విద్యా దిశగా ప్రోత్సాహించేందుకు కేంద్ర ప్రభుత్వం జాతీయ ప్రతిభ ఉపకార వేతనా లు (నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్) అందజే స్తుంది. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు జాతీయ ప్రతిభ ఉపకార వేతనాలకు (ఎన్ ఎం ఎం ఎస్)కు ఎంపికయ్యారని ప్రిన్సిపల్ సుంకరి రవి తెలిపారు.ప్రతి సంవత్సరం ఎనిమిదో తరగతి విద్యార్థులకు జాతీయ స్థాయిలో జరిగే నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ కు నిర్వహించిన ఎంపిక పరీక్షలో ప్రతిభ కనబరిచిన పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు సిరికొండ శశి కుమార్,మిల్కూరి శిశాంత్,సామల సిరి చందన,నాగపురి సిద్ధార్థ లు స్కాలర్షిప్ కు ఎంపికయ్యారని తెలిపారు.వీరికి ఏడాదికి 12 వేల చొప్పున నాలుగేళ్ల పాటు ఉపకార వేతనం వస్తుందన్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రవి మాట్లాడుతూ ఎనిమిదో తరగతి లోనే విద్యార్థులకు ఎన్ ఎం ఎం ఎస్ కోసం ప్రతిరోజు ప్రత్యేక తరగతులు నిర్వహించి వారాంతపు మాసాంతపు పరీక్ష నిర్వహిస్తూ విద్యార్థుల ప్రగతిని ఎప్పటికప్పుడు విశ్లేషణ చేయడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో చదివే విద్యార్థులు కూడా జాతీయస్థాయి పరీక్షలకు అర్హత సాధిస్తున్నట్టు ప్రిన్సిపల్ సుంకరి రవి తెలిపారు.భవిష్యత్తులో ఇదే ప్రణాళికను పాటిస్తూ ఇంకా ఎక్కువమంది జాతీయస్థాయి అర్హత సాధించే విధంగా కృషి చేస్తున్నామని తెలిపారు.ఈ సందర్భంగా స్కాలర్షిప్ కు ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపల్,ఉపాధ్యాయులు అభినందించారు.

# సీఎం పదవి ఎన్ని రోజులు వుంటాదో తెలియదు

### బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి



**ప్రజాపక్షం/జగిత్యాల :** కాంగ్రెస్ పార్టీలో సీఎం పదవికి విలువ లేదని ఆ పదవీ ఎపుడు వుంటాదో, ఊడుతాదో ఎవరికి తెలియదని మాజీ మంత్రి, బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి ఆరోపించారు.జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం జీవన్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు.జాతీయ , అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ప్రాజెక్టు కాళేశ్వరం ప్రాజెక్టు అని వివరించారు.కుంగిపోయినటువంటి పిల్లర్స్ మరమ్మత్తులు చేపట్టలేని అసమర్థ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు.మహారాష్ట్ర సీఎం తో మాట్లాడడానికి అపాయింట్ మెంట్ పొందలేని అసమర్థ సీఎం రెవంత్ రెడ్డి అని మండిపడ్డారు.రేవంత్ నిర్వాకం చూస్తుంటే తెలంగాణ ను ఎండవెట్టి పోలవరం ప్రాజెక్టు, చంద్రబాబుకు వంత పడుతున్నట్టు ఉన్నదన్నారు.తెలంగాణ భవిష్యత్తే బీఆర్ఎస్ తో ముడి ఉందన్నారు.కేసీఆర్ నాయకత్వం లేకుంటే తెలంగాణ రాష్ట్రం లేదన్నారు.తాగు నీటి అవసరాలను గుర్తించి ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టిన వ్యక్తి కేసీఆర్ అని వివరించారు.ప్రాణహిత ప్రాజెక్టు ఎప్పుడైతే పూర్తి చేయలేదో అప్పటివరకు ఓట్లు అడిగే హక్కు రేవంత్ రెడ్డికి లేదన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో పేర్కొన్న విధంగా మూడు లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.రేవంత్ రెడ్డి కి ఆయన ఫ్యూచరే తప్పితే తెలంగాణ ఫ్యూచర్ పై ఆలోచనే లేదన్నారు.రాష్ట్రంలో కరువు ఏర్పడితే ప్రకృతి ప్రసాదించిన దానికి కంటే రేవంత్ రెడ్డి వైపల్యం సృష్టించిన కరువుగానే పరిగణింపబడుతుందన్నారు.ఈ సమావేశంలో నాయకులు హరి చరణ్ రావు, రాజేందర్,వెంకటేశ్వర్ రావు,ప్రవీణ్,సురేందర్ తదితరులు ఉన్నారు.

## ప్రజా పాలన—ప్రగతి ప్రణాళికలో ప్రత్యేక గ్రామసభలు

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం:** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని ఎర్దండి, మూలరాంపూర్, బర్దిపూర్, వేములకుర్తి, వర్షకొండ గ్రామాలలో శనివారం ప్రజా పాలన—ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రత్యేక గ్రామసభలను అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామసభల్లో చేపట్టబోయే కార్యక్రమాలు వర్షాకాల సన్నద్ధత,సురక్షిత తాగునీరు,ఘన వ్యర్థాల నిర్వహణ, జల సంరక్షణ, వనమహోత్సవం, ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ, వరద నివారణ చర్యలపై చర్చించారు.ఈ మేరకు వర్షకొండ గ్రామసభకు ఎంపీడీవో సీహెచ్ గణేష్, ఎర్దండి—మూలరాంపూర్ గ్రామసభలకు ఎంపీఓ ఏవీ రామకృష్ణరాజు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు పోన్ కంటి చిన్న వెంకట్, తరి రామానుజన్, కల్లెడ గంగాధర్, కానుగంటి లాస్యప్రియ,పంచాయతీ కార్యదర్శులు, ఉప సర్పంచులు,వార్డు సభ్యులు,వివిధ శాఖల అధికారులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## కేడిసిసిబి ఫీల్డ్ ఆఫీసర్ సేవలు మరువలేనివి



**ప్రజాపక్షం/మల్లాపూర్ :** మల్లాపూర్ కేడిసిసిబి బ్యాంకులో ఫీల్డ్ ఆఫీసర్ గా పనిచేస్తూ బదిలీపై వెళ్తున్న చిలువేరి శ్రీనివాస్ సేవలు మరువలేనివని బ్యాంక్ మేనేజర్ ప్రవీణ్,సిర్పూర్ మాజీ సర్పంచ్ నల్ల బాపురెడ్డి అన్నారు.బ్యాంకు నందు రైతులకు వ్యవసాయరుణాలు, ఇతరాత్ర సేవలలో శ్రీనివాస్ రైతులకు సేవలు అందించి బదిలీపై ఇబ్రహీంపట్నం మండలంకు వెళ్తుండడంతో శనివారం శాలువాతో సన్మానించి సత్కరించారు.సన్మానించిన వారిలో రిటైర్డ్ మేనేజర్ గంగాధర్,గోల్కొండ రమేష్ నల్ల శ్రీనివాస్ ,మిల్క నవీన్ రెడ్డి,తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ కళాశాలలో ఉచిత పుస్తకాల పంపిణీ

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నూతనంగా ప్రవేశం పొందిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ జి.శ్రీధర్ అధ్యాపకులతో కలిసి శనివారం ఉచితంగా పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలో ప్రథమ సంవత్సరం అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగుతోందని, అర్హులైన విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ కళాశాలల్లో అనుభవజ్ఞులైన అధ్యాపకులచే నాణ్యమైన విద్యతో పాటు అన్ని వసతులు కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు జి.ఎల్.ఎన్. రావు, రాజేశం,లింగమూర్తి, సంపత్,చంద్రమౌళి,బన్సీలాల్,జయ, పూర్ణచందర్,శ్రీనివాస్, జెరూషా,రుక్మ,శివదాస్, వి.కె.రెడ్డి,జూనియర్ అసిస్టెంట్ రాజనర్సు,అశోక్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ పాఠశాలలో పీజీటీ మ్యాథ్స్ ఉద్యోగ అవకాశం!

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం దర్యాపూర్ లోని తెలంగాణ మోడల్ స్కూల్,జూనియర్ కాలేజీలో ఖాళీగా ఉన్న పీజీటీ మ్యాథమెటిక్స్ పోస్టును తాత్కాలిక గంటల ఒప్పంద ప్రాతిపదికన భర్తీ చేయడానికి దరఖాస్తులకు ఆహ్వానిస్తున్నట్లు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ కేసరి సంతోష్ కుమార్ కేసరి ఒక ప్రకటనలో తెలిపారు.అర్హతలు: M.Sc (Mathematics) B.Ed ఉత్తీర్ణత 9వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు బోధించగలగాలి)ఎంపిక విధానం బయోడేటా జిరాక్స్ సర్టిఫికెట్లతో హాజరై డెమో తరగతులు ఈనెల 15,16 తేదీన పాఠశాలలో హాజరు కావలసి ఉంటుందన్నారు మరిన్ని వివరాలకు ప్రిన్సిపాల్ డా. కేసరి సంతోష్ కుమార్ 9885354200 సంప్రదించాలన్నారు.